https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 143 | కర్నూలు | ఆదివారం, 08 అక్టోబర్ 2023 | పేజీలు 09 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari





## కృష్ణా జలాలపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం

- బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్‌కు అప్పగించడంపై అభ్యంతరం
- ట్రిబ్యూనల్ పొడిగించడం ఏపీకి ఆమోద యోగ్యం కాదు
- ట్రిబ్యూనల్ కొత్తగా విధి విధానాలను ఒప్పుకోం
- రాష్ట్రానికి రావాల్సిన జలవాటాలో రాజీ లేదు
- రాష్ట్ర ప్రయోజనాలుపై రాజీపడేది లేదు
- రాష్ట్ర జల వనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,అక్టోబర్7(శ్రీచక్ర) :**

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ను పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం, జల్ శక్తి తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. శనివారం విజయవాడలోని జల వనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన అవార్డు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం జరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కొత్త విధివిధానాలు ఇస్తూ గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో ఈ విషయంపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి న్యాయపోరాటం చేస్తామని మంత్రి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ విషయంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కొత్తగా విధి విధానాలు రూపొందించడానికి తాము ఒప్పుకోమని మంత్రి అన్నారు.



## రాష్ట్రంలో రాక్షసపాలన



**గుంటూరు,అక్టోబర్7(శ్రీచక్ర) :**

గుంటూరులో ధర్మాగ్రహ శాంతి ర్యాలీకి వెళ్లకుండా నోటీసులు ఇవ్వటం ప్రజాస్వామికమని మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక రాష్ట్రంలో ప్రజాస్వామిక పరిస్థితి లేదన్నారు. వైసీపీ గూండాలు దాడి చేసి.. తిరిగి బాధితులపైనే కేసులు పెడుతున్నారన్నారు. ఏపీలో రాక్షస పాలన సాగుతోందన్నారు. 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన జగన్.. విపక్ష నాయకుల పైనా కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నారన్నారు. పోలీసుల అండతో విపక్షాలను వేధిస్తున్నారన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు అరాచక శక్తులకు అండగా ఉంటున్నారని కన్నా పేర్కొన్నారు. శాంతి ర్యాలీకి అనుమతి కోరినా ఇవ్వలేదన్నారు. బ్రిటీష్ పాలనను మించిన అరాచక పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాల్సిన పరిస్థితి ఉందన్నారు. పోలీస్ వ్యవస్థ మొత్తం జగన్ అరాచకాలకు కాపలా కాస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లలు అదృశ్యం అవుతున్నా పట్టించుకునే పరిస్థితి పోలీసులకు లేదని కన్నా లేదన్నారు.

## బిల్డప్ సీఎం జగన్ 27 సార్లు ఢిల్లీకెళ్లి ఏం సాధించారు..?

వెనుకబడిన జిల్లాల రూ.1400 కోట్ల ప్యాకేజీ ఏమైంది..?

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

**అమరావతి,అక్టోబర్7(శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ బిల్డప్ సీఎం జగన్ 27 సార్లు డిల్లీకెళ్లి సాధించేం దేంటి అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, ట్రిబుల్ ఐటీ నిధులు, వెనుకబడిన జిల్లాల రూ. 1400 కోట్ల ప్యాకేజీ ఏమైందని నిలదీశారు. పెట్రో కాంప్లెక్స్, తిరుపతి ఐజర్‌కు నిధులు ఏమయ్యాయని అడిగారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సులో జగన్ పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు 9,371 ఎకరాల్లో గంజాయి ధ్వంసం చేశామన్నారని.. వాటి రుజువులు ఏవి? పోటోలున్నాయా? విజువల్స్ ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్రంలో నిజంగా గంజాయిని అరికడితే బెంగుళూరు, ఉత్తరప్రదేశ్, కేరళ, డిల్లీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పట్టుబడ్డ గంజాయి ఏపీ నుంచే వచ్చాయని అక్కడి పోలీసు ధికారులు ఎందుకు చెబుతారని అడిగారు. బెంగుళూరులో కస్టమ్స్ అధికారులు ఓ పార్సిల్‌ను పరిశీలిస్తే 4.49 కిలోల ఎఫిడ్రిన్ అనే మత్తు పదార్థం దొరికిందని చెప్పారన్నారు. ఇది విజయవాడ భారతీ నగర్‌లోని కొరియర్ సంస్థ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు గుర్తించారన్నారు. గతంలో గుజరాత్ ముంద్రా పోర్టులో ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ పేరుతో రవాణా చేస్తున్న 72 వేల కోట్ల హెరాయిన్ పట్టుబడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజల్ని నాశనం చేసి గంజాయి పండించి వైసీపీ ఎమ్మెల్యేలు కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. సీఎంకి సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని విమర్శించారు. రాయలసీమ ఎండిపోయేలా తీర్మానం చేస్తే... కేంద్ర జలశక్తి మంత్రిని ఎందుకు కలవలేదని అడిగారు. కలవాల్సింది ఇరిగేషన్ మంత్రినా? నిర్మలా సీతారామన్‌నా? అని ఎమ్మెల్సీ అన్నారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడేందుకు, తన కేసుల మాఫీకోసమే సీఎం డిల్లీ పర్యటనలు అని వ్యాఖ్యలు చేశారు. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుదే అని చెప్పుకొచ్చారు. జీ20 సదస్సులో అరకు కాఫీని విదేశీ ప్రతినిధులకు గిఫ్ట్‌గా ఇచ్చినందుకు చంద్రన్నకు పాధాబివందనమన్నారు. అలాంటి ఉత్తరాంధ్రని గంజాయితో నాశనం చేస్తూ... కేంద్రానికి తప్పుడు నివేదికలిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయికి బానిసలై తాడేపల్లి సీఎం ఇంటి పక్కనే రైల్వే ట్రాక్‌పై ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సీఎం జగన్ అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఢిల్లీ వెళ్లిన సీఎం ట్రిబ్యునల్ గురించి ప్రధానిని కలవకుండా అక్కడే ఉండి లేఖ రాయడం ఏంటి? అని ప్రశ్నించారు. సీమను ఎడారి చేసేలా నిర్ణయాలు జరుగుతున్నా... జగన్ మాత్రం ఏమీ పట్టనట్టున్నారని.. జగన్ సీమకు చేస్తున్న అన్యాయం ప్రజలకు అర్థమైందని పంచుమర్తి అనురాధ వ్యాఖ్యలు చేశారు.



## నెలల తరబడి సెక్షన్-30 ఏంటీ : అచ్చెనాయుడు



**అమరావతి,అక్టోబర్7(శ్రీచక్ర) :**

ఆంక్షల పేరుతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 144 సెక్షన్ టీడీపీకేనా..? వైసీపీకి లేదా..? అని ఫైర్ అయ్యారు. సురక్ష అంటూ వైసీపీ నేతలు రోడ్డెక్కడం లేదా..? అని ప్రశ్నించారు. నెలల తరబడి సెక్షన్-30 ఏంటని నిలదీశారు. సెక్షన్-30 విపరీతంగా వినియోగించడంపై కోర్టుకెళ్తామన్నారు. పోలీసులే లేకుంటే తాడేపల్లి ప్యాలెస్ ఉండేది కాదన్నారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీపై ఆలోచన చేస్తున్నామన్నారు. బాలయ్య టీటీడీపీ లీడర్లతో చర్చిస్తున్నామన్నారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జగన్ అవినీతి జరిగిందని సీబీఐ, ఈడీ దర్యాప్తులో తేలిందని అచ్చెన్నాయుడు అన్నారు. చంద్రబాబుపై ఎలాంటి ఆధారాల్లేకుండా అరెస్ట్ చేశారన్నారు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తోందన్నారు.

## ఢిల్లీ చేరుకున్న లోకేశ్

**న్యూఢిల్లీ,అక్టోబర్7(శ్రీచక్ర) :**

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష ఢిల్లీకి చేరుకున్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చంద్రబాబు కేసు అంశంపై నారా లోకేష్ చర్చించనున్నారు. సోమవారం సుప్రీంకోర్టులో చంద్రబాబు నాయుడు పిటిషన్ విచారణ నేపథ్యంలో లోకేష్ ఢిల్లీకి చేరుకున్నారు. కాగా.. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా 'కాంతితో క్రాంతి' కార్యక్రమానికి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం7 గంటల నుంచి 7.5నిమిషాల వరకు విధుల్లో దీపాలు, కొవ్వొత్తులు, మొబైల్ టార్చ్ లైట్లతో ప్రజలు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్, టీడీపీ నేతలు పాల్గొనున్నారు. నిరసనలను సోషల్‌మీడియాలో షేర్ చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు.




## ఐటి కంపెనీలను కాదు ముందుగా

- నీటి వాటాల సంగతేల్చు : శైలజానాథ్

**అనంతపురం,అక్టోబర్7(శ్రీచక్ర) :**

తెలంగాణ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజా నాథ్ కౌంటర్ ఇచ్చారు. ఐటీ కంపెనీలు ఏపీకి పంపిస్తాం... స్థలాలు ఇప్పిస్తాం అని చెప్పడం కాదని నీటి వాటాల సంగతేంటని ప్రశ్నించారు. కేటీఆర్ ఐటీ కంపెనీలు ఏపీకి పంపిస్తామని చులకన భావనతో మాట్లాడడం.. తమ మనోభావాలను దెబ్బతీసిందన్నారు. కృష్ణా జలాల పంపిణీపై కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ రాయలసీమకు చావు దెబ్బలాంటిదన్నారు. బీజేపీ అప్పర్ భద్ర ప్రాజెక్టును కర్ణాటక ఎన్నికల కోసం వాడుకుందని శైలజానాథ్ అన్నారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల కోసమే కృష్ణా జలాల పంపిణీపై కొత్త నోటిఫికేషన్ బీజేపీ ఇచ్చిందన్నారు. రాయలసీమకు శ్రీశైలం నీటిని ఇవ్వాలన్నారు. హంద్రీనీవా గాలేరు నగరి ప్రాజెక్టులు మూతపడుతాయని శైలజానాథ్ అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి వెళ్లడం కాదు.. రాష్ట్రానికి కావాల్సిన హక్కులను సాధించడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా అందరినీ కలుపుకుని పోయి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. బీజేపీ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని శైలజానాథ్ అన్నారు.



# స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ఎందుకు స్పందించరు ?

- **జర్నలిస్టు సంఘాల తీరుపై విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్7(శ్రీచక్ర) :**

తెలంగాణలో జర్నలిస్టులపై దాడులు, కేసులు, సమస్యలపై ఏనాడు స్పందించని జర్నలిస్టు సంఘాలు న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై, జర్నలిస్టులపై పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ ఆందోళనకు దిగారు. చాలాకాలం తరవాత జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగడం మంచిదే. అయితే ముందుగా మన రాష్ట్రంలో సమస్యలపై ఆందోళనకు దిగితే మంచిది. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే), ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ మంచిదే అయితే, ముందుగా ఇక్కడి సమస్యలపై ఇంతకాలంగా ఎందుకు ఆందోళనలకు దిగడం లేదో యూయనియన్ నేతలు తెలపాలి. ఆన్‌లైన్ వార్తా వెబ్‌సైట్ 'న్యూస్ క్లిక్'పై తీవ్రమైన ప్రతీకార దాడులకు దిగి, దారుణమైన వేధింపులకు గురి చేసిందన్నది ప్రధాన ఆరోపణగా ఉంది. అయితే నిజానిజాలు రాబట్టాలి. అయినా ఇప్పటి వరకు, 'న్యూస్ క్లిక్'పై ఎలాంటి నిర్దిష్టమైన ఆరోపణలను ప్రభుత్వం వెల్లడించలేదు. వెబ్‌సైట్ ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థను, మరొకరిని ఘోరమైన 'ఉపా' , ఇతర చట్టాల్లోని నిరంకుశ నిబంధనల కింద అరెస్టు చేయడానికి గల కారణమేంటో కూడా చెప్పలేకపోయిందన్నది ప్రధాన ఆరోపణ. చైనాతో సంబంధాలు కలిగిన తీవ్రవాద కేసులో ఈ వెబ్‌సైట్‌పై దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే చైనా అనుకూల ప్రచారం లేదా తీవ్రవాద సంబంధాలు కలిగినట్లుగా సూచించే ఏ వ్యాసం లేదా సమాచారం ఇంతవరకు వెలుగులోకి రాలేదు. అలాగే తమకు ఇంతవరకు ఎఫ్ఐఆర్ కాపీని కూడా ఇవ్వలేదని వెబ్‌సైట్ యాజమాన్యం చెబుతోంది. తమపై మోపిన నేరాల వివరాలు కూడా తమకు తెలియచేయలేదని పేర్కొన్నారు. ఇంకా, 'న్యూస్ క్లిక్'తో సంబంధమున్న ఉద్యోగులు, కంట్రిబ్యూటర్ల నివాసాలపైనా దాడులు చేశారు. వారిలో చాలా మంది మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. వెబ్‌సైట్‌పై తీసుకున్న ఈ చర్యలేవీ కొత్తవేమీ కాదు. 2021 నుండి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయ పన్ను శాఖల దాడులను, నిశిత పరిశీలనలను 'న్యూస్ క్లిక్' ఎదుర్కొంటూనే వుంది. న్యూస్ క్లిక్'కు అనుకూలంగా ప్రాథమిక సాక్ష్యాధారాలు కలిగిన కేసులో ఢిల్లీ హైకోర్టు పుర్కాయస్థను అరెస్టు చేయకుండా రక్షణ కల్పించింది. పైగా 'న్యూస్ క్లిక్' సంస్థపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఇ.డి ని కూడా ఆదేశించింది. ఇదే విషయమై ఆదాయ పన్ను శాఖ దాఖలు చేసిన ఫిర్యాదును కూడా దిగువ కోర్టు తోసిపుచ్చింది. ఓ రకంగా కోర్టు వారికి అనుకూలంగా మద్దతుగా నిలిచింది. ఈ సమయంలో తెలంగాణ జర్నలిస్టులు మద్దతు తెలపడం మంచిదే. అయితే తెలంగాణ జర్నలిస్టులు పలువురిని పలు కేసుల్లో నిర్బంధించారు. వేధించారు. అనేక సమస్యలు ఉన్నాయి. హౌజింగ్ సొసైటీ విషయంలో సుప్రీం తీర్పును కూడా ఖాతరు చేయడం లేదు. ఇవన్నీ సమస్యలుగా ఎందుకు గుర్తించడం లేదన్న జర్నలిస్టుల సమస్యలకు యూనియన్లు సమాధానం ఇచ్చుకోవాలి. చిన్నచితకా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలపైనా స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

## సంపాదకీయం

# జలవివాదాలను కొనసాగించరాదు !

దేశంలో జలవివాదాల పరిష్కారం, నదుల అనుసంధానంలో కేంద్రం సమర్థ నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఈ కారణంగా జలసంరక్షణ కొడిగడుతోంది. అలాగే రాష్ట్రాల మధ్య జలపంచాయితీలు తేలడం లేదు. ఇటీవల కర్నాటక, తమిళనాడు మధ్య మరోఆరు కావేరీ పంచాయితీ ముదిరి బందుల వరకు వెళ్లింది. ఇలా ఎంతకాలం ఈ సమస్యలను పొడగిస్తూ పోతే అంతగా అవి ముదిరి పోతాయని గుర్తించాలి. నదులను జాతీయ సంపత్తిగా గుర్తించ, వాటిని మన భూ, తాగునీటి అసవరాలకు తగ్గట్లుగా తీర్చిదిద్దాలి. కొత్త ప్రాజెక్టులను కట్టుకోవాలి. సముద్రంలోకి నదీ సంపద వృధాగా పోకుండా చూసుకోవాలి. అందుకు బృహత్ ప్రణాళిక అవసరం. కానీ పాలక పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో అడుగు వేయడం లేదు. కేవలం రాజకీయ లబ్దికి కావాల్సిన విషయాలను ఎగదోస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇది తగదని కేంద్రం గుర్తిస్తే మంచిది. తాజాగా ఎన్నికల ముందు కృష్ణాజలాల పంచాయితీపై తీసుకున్న నిర్ణయం, బోర్డు ఏర్పాటు, పంపకాల వల్ల తెలంగాణ ఒప్పుకున్నా ఎపి మడతపేచీ పెడుతోంది. ఇలాంటి పంచాయితీలు రాకుండా ఇరు రాష్ట్రాలను కూర్చోబెట్టి ఒప్పందాలు చేస్తే బాగుండేది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీకి సంబంధించి బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యున్‌లకు అధికారాలు కట్టబెడుతూ కేంద్రప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం మేరకు జారీచేసిన టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను శుక్రవారం రాత్రి గెజిట్‌లో ప్రచురించారు. గోదావరి జలాల మళ్లింపు ద్వారా కృష్ణాలోకి వచ్చే జలాలపై కూడా విచారణ జరపాలని సూచించింది. మూడేండ్లలో విచారణ పూర్తిచేసి నివేదిక సమర్పించా లని ఆదేశించింది. ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదించిన ప్రాజెక్టులవారీగా కేటాయించాల్సి ఉన్నది. నీటిలభ్యత తక్కువగా ఉన్నప్పుడు ప్రాజెక్టులవారీగా వినియోగించుకోవడానికి ఆపరేషన్ ప్రొటోకాల్‌ను రూపొందించాల్సి ఉన్నది. ఆ మేరకు విచారణ చేపట్టాలని ఇప్పటికే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ -2కు కేంద్రం టీవోఆర్ జారీ చేసింది. ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 కింద చేపట్టిన విచారణ యథాతథంగా కొనసాగుతుంది. పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించడంతో కృష్ణాలో ఏర్పడిన 80 టీఎంసీల మిగులు జలాల్లో ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలను కేటాయించారు. ఆ జలాలను నాగార్జునసాగర్ ఎగువన మాత్రమే వాడుకో వాల్సి ఉన్నది. ఆ 45 టీఎంసీల జలాలపైనా ట్రిబ్యునల్ విచారణ జరిపి ఏపీ, తెలంగాణకు పంచాల్సి ఉన్నది. అంతరాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం 1956 సెక్షన్ 5(1) ప్రకారం ట్రిబ్యునల్-2 విచారణ జరిపి నివేదిక సమర్పించాలి. ఈ క్రమంలో. కృష్ణ ట్రైబ్యునల్ విషయంలో ఎపి సిఎం జగన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ రాశారు తదుపరి చర్యలు తీసుకోకుండా నిలిపి వేయాలని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణా జలాల పై కోర్టులో కేసులు పెండింగ్ ఉండడంతో తదుపరి చర్యలు నిలిపి వేయాలని జగన్ కోరారు. ప్రధానికి ముఖ్యమంత్రి రాసిన లేఖలో కీలక అంశాలు వెల్లడించారు. కృష్ణానదిలో 2130 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని...ట్రైబ్యునల్ లెక్కకట్టిందని వెల్లడించారు. 75శాతం ప్రవాహా లు ఉంటాయన్న అంచనాతో ఈ లెక్క వేసిందని.... దీని ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టీఎంసీల నీటిని కేటాయించింది చెప్పారు. 2130 టీఎంసీల కన్నా అధికంగా ఉన్న నీటిని, మిగులు ప్రవాహాలను ఉపయోగించుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. కృష్ణానదీ జలాలపై ఆధారపడ్డ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో దాఖలు చేశాయి. సెక్షన్ 5(2) ప్రకారం ఐచిఅ÷-ఎఎ నివేదికను పక్కన పెట్టాలంటూ ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టును అభ్యర్థించింది. సుప్రీం కోర్ట్ తన ఉత్తర్వుల ద్వారా 2011 సెప్టెంబర్ 16న స్టే ఇచ్చింది. ఈ సమస్యను కేంద్ర జలశక్తిశాఖ మంత్రి దృష్టికి 2021 వ సంవత్సరంలో తర్వాత 2022వ సంవత్సరంలో తీసుకురావడం జరిగింది. ట్రైబ్యునల్ ద్వారా జరిగిన కేటాయింపులకు ఎలాంటి భంగంరాకుండా చట్టపంగా న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధన, ఫిర్యాదు ప్రకారం.. ఈ విధివిధానాలు కేవలం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకే పరిమితం చేశారు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల కృష్ణానది ప్రవాహాలపై ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజ నాలకు విఘాతం కలిగే అవకాశం ఉందని కూడా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు మాత్రమే వీటిని పరిమితం చేయడం, కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ఇతర రెండు రాష్ట్రాలయిన మహారాష్ట్ర కర్ణాటకలను పూర్తిగా మినహాయించాలని ఏకపక్షంగా సూచించడం అశాస్త్రీయమని తెలిపారు. ఇది జాతీయ ఆస్తి అయిన నీటి వనరులను న్యాయంగా వినియోగించుకోవ డానికి వ్యతిరేకమైంది కూడా అన్నారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకుని, ఇందులో ఉన్న న్యాయపరమైన చిక్కులను పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, తదుపరి చర్యలు తీసుకోకుండా సంబంధిత వ్యక్తులను ఆదేశించవలసిందిగా కోరారు. మొత్తంగా ఇక్కడా పేచీ వచ్చిందని గుర్తించాలి. నిజానికి జాతీయ జల విధానం ఉంటే ఇలాంటి పంచాయితీలు రావు. ఇదొక కృష్ణా జలాలలకు సంబంధించిన వ్యవహారమే కాదు. దేశంలోని అన్ని నదీ జలాల విషయంలోనూ తగు ప్రణాళిక రచించాల్సిన అసవరంగా గుర్తించి ముందుకు వెళితే మంచిది.

# పేద మహిళల కోసమే చీరల పంపిణీ

- **బతుకమ్మ పండగు కానుగా చీరలు అందచేత**
- **దీనిని కూడా విమర్శించడం తగదు: వేములు**

**హైదరాబాద్,అక్టోబర్7(శ్రీచక్ర) :**

ఏటా తెలంగాణలో బతుకమ్మ చీరల పంపిణీ జరుగుతోంది. అయితే వాటిలో నాణ్యత ఉండడం లేదన్న విమర్శలు ఉన్నాయి. చేనేతలే నేస్తున్నా నేత చీరలు ఇస్తే బాగుటందని మహిళలు అంటున్నారు. ఏటా పలుచోట్ల నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పూర్తిగా నేత చీరలే ఇవ్వాలని కోరుకుంటున్నారు. అయితే ఆడబిడ్డలకు పండుగ కానుకగా బతుకమ్మ చీరెలను సీఎం కేసీఆర్ అందిస్తున్నా రని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి పేర్కొన్నారు. దీనిపై కొందరు పనిగట్టుకుని విమర్శలు చేడం సరికాద న్నారు. మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేయడం ద్వారా పండగవేళ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. బతుకమ్మ పండుగకు సారె పెడుతున్న సర్కారుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టు చీరలను మైమరించే డిజైన్లలో వచ్చాయని, సద్దుల బతుకమ్మ రోజున ఇవే చీరెలతో ఆడుకుంటామని తెలిపారు. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఆడపడుచుకు సీఎం కేసీఆర్ బతుకమ్మ సారెను అందిస్తున్నారని పేర్కొన్నారు. కొందరు కావాలనే దీనిని ఒక అంశంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ పెద్దన్నలా అందిస్తున్న పండుగ కానుక బతుకమ్మ చీరెల పంపిణీ ఊరూరా పండుగలా జరుగుతుందని దానిపైనా విమర్శలా అనిపేర్కొన్నారు. ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరెలను అందిస్తున్నట్లు గుర్తించాలని అన్నారు. అన్ని రేషన్ షాపుల వద్ద మహిళలకు చీరెలను పంపిణీ చేస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ప్రతి మహిళకు బతుకమ్మ చీర అందుతుందన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతీ ఏడాది దసరా కానుకగా అందించే బతుకమ్మ చీరెలను కులమతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ అందిస్తున్నారని అన్నారు. మహిళలు రేషన్‌కార్డు తీసుకొని వెళ్లి బతుకమ్మ చీరెను తీసుకోవచ్చున్నారు. మహిళల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

- **ప్రజలంతా ఉపయోగించుకోవాలి : మంత్రి రజని**

**గుంటూరు, అక్టోబర్ 7 (శ్రీచక్ర) :**

పేదలకు ఆరోగ్య రక్షణ అందించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని మంత్రి విడుదల రజని అన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహార స్టాల్స్ ను అలాగే వైద్య ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేసిన శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహార్ కిట్లను అందజేస్తున్నామని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా రోగులకు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో స్త్రీలకు ,పురుషులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి తగు సూచనలు చేయాలని సూచించారు. వైద్య శిబిరంలో చికిత్స అందిస్తున్న డాక్టర్లు, ప్రత్యేక వైద్య నిపుణుల వివరాలను, రోగుల కంటి సమస్యల గురించి వివరించాలని అన్నారు.. నాణ్యమైన కంటి పరీక్షలు చేసి వారికి చికిత్స, మందులు అందిండం జరుగుతందని అన్నారు. అలాగే, కళ్ళజోళ్ళు అవసరమైన వారిని గుర్తించి వాటిని అందిస్తున్నారని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులందరికి పూర్తి స్థాయిలో వైద్య చికిత్సలు అందించే వరకు వైద్య సిబ్బందితో పాటు ఇతర వైద్య సహా యకులు అందరూ శిబిరంలో తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇంటింటికి సర్వే నిర్వహించేటప్పుడు అందు బాటులో లేనివారు నేరుగా వైద్య శిబిరానికి వస్తే వారి పేరుని కూడా కొత్తగా నమోదు చేసుకొని, అవసరమైన వైద్య చికిత్సతో పాటు మందులు ఉచితంగా అందించాలని మంత్రి సూచించారు.

# తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

- **వారాంతంలో తగ్గడంతో సులువుగా దర్శనాలు**

**తిరుమల,అక్టోబర్7(శ్రీచక్ర) :**

తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. వారాంతంలో భక్తుల రద్దీ ఎప్ఉడూ ఎక్ఉవగా ఉండాల్సి ఉండగా, ఎందుకనో భక్తుల రాక తగ్గింది. ఈ శనివారం మాత్రం భక్తుల రద్దీ ఏమాత్రం లేదు. క్యూలో కూడా భక్తులు పెద్దగా లేకపోవడంతో శ్రీవారి దర్శనానికి భక్తుల్ని నేరుగా దర్శనానికి అనుమతిస్తున్నారు. శ్రీవారి దర్శనానికి కేవలం మూడు గంటల సమయం మాత్రమే పడుతోంది. ఇక శుక్రవారం శ్రీవారిని 72,104 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం 3.8 కోట్ల రూపాయలు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇక శుక్రవారం శ్రీవారికి 25,044 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కాగా.. ఈ నెల 14 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుంది. 15 నుంచి 23 వరకూ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 23 న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఇకపోతే తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో నూతనంగా వేదాశీర్వచన, కుంకుమార్చన ఆర్జిత సేవలను ప్రవేశపెట్టామని, వీటిని టీటీడీ వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చని ఈవో ధర్మారెడ్డి తెలిపారు.ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. టీటీడీ ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హార్ట్ సెంటర్‌కు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబరులో 21.01 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా వీరి ద్వారా రూ.111.65 కోట్లు హుండీ ఆదాయం సమకూరిందని వెల్లడించారు.

# నిరంతర విద్యుత్ ఘనత కెసిఆర్‌దే

ధర్నాలు, రాస్తారోకోలు మాయం: ఎర్రబెల్లి

**జనగామ,అక్టోబర్7(శ్రీచక్ర) :**

దేశంలో వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే విద్యుత్ కోతలు లేవని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత ఉండేదని, కరెంటు కోసం రైతులు, ప్రజలు నిత్యం రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఘటనలను గుర్తుచేశారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో విద్యుత్ కొరత ఉన్నదని, పవర్ హాలీడే ప్రకటించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో వ్యవహరించి రూ.96,500 కోట్లు ఖర్చు చేసి విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి దేశంలోనే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దారన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నదన్నారు. రాష్ట్ర విభజన కింద తెలంగాణకు 7780 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని, సీఎం కేసీఆర్ ముందుచూపు, సీఎండీ ప్రభాకర్‌రావు చొరవతో నేడు 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉన్నామని చెప్పారు. వేసవికాలంలో నిమిషం కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. చాలీచాలని విద్యుత్ సరఫరాతో పంటలు ఎండి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడేవారని ఆవేదన వ్యక్తంచేశారు. నేడు ధర్నాలు, రాస్తారోకోలు ఎక్కడా లేవన్నారు. ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**భీమవరం, అక్టోబర్7(శ్రీచక్ర) :**

ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను చేపట్టిందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదవాడికి ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలంతా ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికీ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.

# బిఆర్ఎస్‌లో పెరుగుతున్న అసంతృప్తి

వరుసగా పార్టీని వీడుతున్న నేతలు

పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రేఖానాయక్

**హైదరాబాద్,అక్టోబర్7(శ్రీచక్ర) :**

ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో భారత్ రాష్ట్ర సమితికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తమను వీడి ఎవరూ పోరన్న గుడ్డినమ్మకంతో ఉన్న పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే మైనంపల్లి హన్మంతరావు, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పార్టీని వీడారు. టికెట్ ఆశించి భంగపడిన నేతలు ఒక్కొక్కరిగా పార్టీలు మారేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాజాగా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖా నాయక్ బీఆర్ఎస్ వీడనున్నారని బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైన సమయంలోనే ప్రచారం జరిగింది. తనకు టికెట్ కేటాయించకపోవడంతో అసంతృప్తికి లోనైన ఎమ్మెల్యే రేఖా నాయక్ ఎట్టకేలకు శుక్రవారం నాడు బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. కేసీఆర్ పార్టీలో మహిళలకు గౌరవం లేదని ఆరోపించారు. పార్టీ తరఫున వరుస ఎన్నికల్లో గెలిచిన తనకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేస్తా అని స్పష్టం చేశారు. అయితే ఏ పార్టీ తరఫున తాను బరిలోకి నిలుస్తానో త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. మరోవైపు రేఖా నాయక్ కు బీఆర్ఎస్ టికెట్ నిరాకరించిన సమయంలోనే ఆమె భర్త శ్యామ్ నాయక్ కాంగ్రెస్‌లో చేరడం తెలిసిందే. కేసీఆర్ నుంచి హామీ వస్తుందని ఆశించిన ఆమెకు భంగపాటు తప్పలేదు. దాంతో బీఆర్ఎస్ ను వీడాలని ఆమె నిర్ణయించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ పై తీవ్రస్థాయిలో ఆమె మండిపడ్డారు. తన దగ్గర ఉన్న ఎస్.బి. కానిస్టేబుళ్లను కూడా తీయడం సరికాదని మండిపడ్డారు. ఖానాపూర్ లో మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు కావడానికి నేను ఎంతో కృషి చేశానని చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తాను రెబల్ గా నైనా, ఇండిపెండెంట్ గా నైనా తప్పక పోటీలో ఉంటానని ఇటీవల చెప్పారు. అభివృద్ధి నేను చేస్తే గొప్పలు వారు వేరే వాళ్లు చెప్పుకోవడం సరికాదన్నారు. తన భర్త పార్టీ మారారని, తాను బీఆర్ఎస్ లో ఉన్నానని చెప్పినా వేధించారని ఎమ్మెల్యే ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే తన అల్లుడు ఐపీఎస్ బదిలీపై స్పందిస్తూ రేఖానాయక్ కన్నీళ్లు పెట్టుకున్నారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తండ్రి సీపీఐ పార్టీలో పనిచేయడం లేదా అని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశానని, నియోజకవర్గం కోసం కూడా పని చేశానని చెప్పారు. 9 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నానని... అభ్యర్థి కోసం అభివృద్ధిని ఆపడం ఏమిటని ఖనాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ ప్రశ్నించారు. అయితే బిఆర్ఎస్ నుంచి మరిన్ని వలసలు ఉంటాయని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చాలామంది క్యూ కడతారని రేవంత్ రెడ్డి కూడా ఇటీవలే ప్రకటించారు.

# అన్నివర్గాల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

- **హ్యాట్రిక్ విజయం ఖాయం: జీవన్ రెడ్డి**

**నిజామాబాద్,అక్టోబర్7(శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాలకు సమ ప్రాధాన్యం అందిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతున్నారని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దేశం గర్వించేవిధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబంలో మనో ధైర్యాన్ని, సంతోషాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి పక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మెనిఫెస్టో రాబోతుందన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన హాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. హామీలను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు లేదని, ఆ పార్టీ నాయకుల మాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు.

# భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే.... టి.జి భరత్

**కర్నూలు, అక్టోబర్ 7(శ్రీచక్ర)**

భవిష్యత్తు అంతా తెలుగుదేశం పార్టీదేనని ప్రజలకు తెలిసిపోయిందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం రాత్రి నగరంలోని 5 వ వార్డులోని చిత్తారివీధిలో టిడిపి నేతలు మెహబూబ్ ఖాన్, రమీజ్ ఆధ్వర్యంలో హినయత్, సద్దాం బృందం వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ వీరికి కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీ బలపడుతోందన్నారు. అందుకే అధికార పార్టీని వీడి టిడిపిలో చేరేందుకు యువకులు ముందుకువచ్చారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ నాలుగున్న సంవత్సరాల పాలనకు తేడా ఏంటో ప్రజలందరూ గమనించాలని కోరారు. పన్నులతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. ప్రజలు ఆలోచించాలని, ఎన్నికల సమయంలో వచ్చి మాయాబజార్ మాటలు చెప్పి మోసం చేసేవాళ్లని ఎప్పటికీ నమ్మకండని భరత్ కోరారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం డెవలప్ అవుతుందన్నారు. ఇక తనకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా




చూసుకుంటానన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తానని చెప్పారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రంలో టిడిపి నేతలు బాలు, షఫిఉల్లా, సురేష్, అంజి, కిట్టు, సుశీలమ్మ, లలితమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఉచిత వైద్యం

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 (శ్రీచక్ర) :**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలందరికీ ఉచితంగా వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దకడబూరులోని స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు వైద్య సిబ్బంది 9 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అయుస్మాన్ భారత్ ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన పథకం మరియు వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఈఓఆర్డి జనార్ధన్, సిహెచ్ఓ కృష్ణ మోహన్, వైసీపీ నేతలు ముక్కరన్న, జాము మూకయ్య, అర్లప్ప, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి,



పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాబుకు మద్దతుగా కాంతితో క్రాంతి నిరసన ప్రోగ్రాం

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 (శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి కార్యక్రమంతో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో టీడీపీ శ్రేణులు క్రొవ్వొత్తులు వెలిగించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమాకాంతరెడ్డి, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ మాట్లాడుతూ చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. అవినీతిపరుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత చంద్రబాబుకు అవినీతి మరకను అంటించేందుకే బాబును అరెస్టు చేశారని తెలిపారు. జగన్ కు దమ్ముంటె బాబు తప్పు చేసినట్లు ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బాబు త్వరలో కడిగిన ముత్యంలా బయటకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు మీ సేవ ఆంజనేయులు, మహదేవ, దశరథ రాముడు,



నరసన్న, వీరేష్ గౌడ్, సత్యన్న గౌడ్, ముక్కన్న, కంబగిరి, భీంరాయుడు, హజరత్ వలి, రాఘవరెడ్డి, నాగేష్, నర్సిరెడ్డి, తాయన్న తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**శ్రీచక్ర, కనిగిరి**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోనే శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దోసపాటి నరసయ్య ఆదేశాల అనుసరం కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పావులూరి వెంకటేశ్వర్లు కాశిరెడ్డి కాలనీకి చెందిన వృద్ధ దంపతులు కత్తి శంకరయ్య, సుబ్బమ్మ దివ్యాంగురాలు మరియు మరో దివ్యాంగుడికి నిత్యవసర సరుకులు, బియ్యము కందిపప్పు చింతపండు, నూనే,దుప్పట్లు అందజేశారు. కనిగిరి పరిసర ప్రాంతంలో యాచించుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి మా సంస్థ అధ్యక్షులు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని సంస్థ అధినేత నరసయ్య అన్నారు. సమస్థ అధినేత నర్సయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వృద్ధులు నడవలేని స్థితిలో ఉన్నారని, వారి జీవనం కోసం యాచించుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్న వృద్ధలను,చూస్తే బాధాకరమని, వారి రోజువారి ఖర్చులకోసం పట్నంలో యాచించుకుంటూ ఉంటారని తెలిపారు. ఇలాంటి



వారికి సహృదయం కలిగిన వారు సహాయ సహకారాలు అందించగలరని ఆయన అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీధర సాయికుమార్, వసంతు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి- సర్పంచ్ దద్దాల భార్గవి

**శ్రీచక్ర, వెలిగండ్ల**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని హుస్సేన్ పురం సర్పంచ్ దద్దాల మంజు భార్గవి అన్నారు. శనివారం నాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆమె గ్రామంలోని ప్రజలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారి వైద్య అవసరాల మేరకు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదవాడిని కంటికి రెప్పలా కాపాడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దద్దాల మంజు భార్గవి , ఎంపీటీసీ దేవి రెడ్డి జనార్ధన్ రెడ్డి , దేవిరెడ్డి ప్రసాద్ రెడ్డి ,ఆవుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో ,డాక్టర్స్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, హెల్త్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కల్లూరు, అక్టోబర్ 7(శ్రీ చక్ర)**

కల్లూరు అర్బన్ 32 వార్డు ముజఫర్ నగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 32 వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ సందేపోగు,వార్డులోని వైఎస్సార్ సీపీ నాయకులు గోపినాథ్,సిరాజ్, ఉస్మాన్,షేక్షా వలి,ముల్ల హుస్సేన్ సాహెబ్,హెూటల్ భాష,అబ్దుల్లా, రామాంజనే యులు, రామన్న,మధు,బాబు,హరి,ఇంకా పలువురు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాలతో కూడిన పౌష్టికాహారం అవసరం



**పెద్దకడబూరు, అక్టోబర్ 7 (శ్రీచక్ర) :**

పోషకాలతో కూడిన పౌష్టికాహారం గర్భిణులు, బాలింతలకు చాలా అవసరమని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, ఈఓఆర్డి జనార్ధన్, వైసీపీ నాయకులు జాము మూకన్న, ముక్కరన్న, అర్లప్ప పరిశీలించారు. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే రోగాలు దరికి రావని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలు రూపురేఖలు మారుస్తా.. టి.జి భరత్



**కర్నూలు, అక్టోబర్ 7(శ్రీచక్ర)**

కర్నూలు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే కర్నూలు రూపురేఖలు మారుస్తానని కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్ చెప్పారు. శనివారం నగరంలోని 11 వ వార్డు పరిధిలోని ఎర్రబురుజులో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు గ్యాస్, కరెంటు, నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని మొరపెట్టుకున్నారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వస్తే అన్ని ధరలు నియంత్రణలో ఉంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కర్నూలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. అందరి పనితీరును చూసిన ప్రజలు తనకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కర్నూలును అభివృద్ధి చేస్తానని, పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతం రూపురేఖలే మారిపోతాయన్నారు. ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో మోసపూరిత మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దని కోరారు. తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, నేతలు అనంతయ్య, మధుబాబు, సురేష్, రవి, శ్రీను, జగదీష్, ఈశ్వర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న దారపనేని

**శ్రీచక్ర, కనిగిరి**

దేవతామూర్తులకు అనువైన రోజు, భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను కొలిచేవారికి



మోక్షమార్గం చూపించే శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామిని, నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన జగన్మాత వెంగమాంబ అమ్మవారిని, ఎంతో పురాతన కాలం నుండి నిత్య పూజలు అందుకుంటున్న నాయకుడి గుడి, అభయ ఆంజనేయ స్వామిని, మాల కొండపై వెలసివున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని దేవస్థానాలలో దారపనేని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి పట్టు వస్త్రం బహుకరించి తీర్థప్రసాదాలను అందజేశారు. మట్లె రాహుల్ యాదవ్, యరసింగు రాయుడు,పోక నాయుడు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో సంఘీభావం తెలిపిన మండల నాయకులు

**శ్రీచక్ర- హనుమంతునిపాడు**

కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్




ముక్కుఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కాంతిలో క్రాంతి కార్యక్రమంలో భాగంగా హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర తెలుగుదేశం కార్యకర్తలు లైట్లు ఆపేసి పార్టీ ఆఫీసు ముందు కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మురహరి నరసయ్య,గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మారం రెడ్డి వెంకటరెడ్డి,తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, బాల గురువారెడ్డి,గంట హరినాద్ రెడ్డి, గాయం చెన్నారెడ్డి, గంటా పెద్దిరెడ్డి, గాయం శ్రీనివాసరెడ్డి, వినుకొండ కాశీం వలి, సుంకిశాల కృపయ్య, కత్తి ప్రవీణు, గంటా మహేంద్ర, ఎక్కంటి మని వర్ధన్ రెడ్డి, బాలకోటయ్య, గాయం రామిరెడ్డి,తదితర తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నూతన జగనన్న కాలనీలో లబ్ధిదారుల ఇల్లు పరిశీలన

హౌసింగ్ ఏఈ ఇర్ఫాన్



**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని రామాపురం పంచాయతీలోని హుస్సేన్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలు హౌసింగ్ ఏఈ ఇర్ఫాన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ నిర్మిస్తున్న షేక్ షాహినా లబ్ధిదారుని ఇంటి నిర్మాణాలు పరిశీలించడమే కాకుండా త్వరగా లబ్ధిదారులకు బిల్లులు నమోదు చేసి వారికి వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, స్థానిక వైసిపి నాయకులు చెన్నారాయుడు తదితరులు పాల్గొన్నారు

# అమెరికా లో విషాదం..అనుమానాస్పదంగా భారత సంతతి కుటుంబం మృతి

**న్యూజెర్సీ అక్టోబర్ 7శ్రీ చక్ర**

అగ్రరాజ్యం అమెరికా లో విషాదం చోటు చేసుకుంది. న్యూజెర్సీ రాష్ట్రంలో నివసిస్తున్న భారత సంతతికి చెందిన దంపతులు వారి ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మరణించారు. వారంతా ఇంట్లోనే శవాలై కనిపించారు. ఘటనపై న్యూజెర్సీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.భారత సంతతికి చెందిన తేజ్ ప్రతాప్ సింగ్ (43) తన భార్య సోనాల్ పరిహార్ (42) 10 ఏళ్ల కుమారుడు, 6 ఏళ్ల కుమార్తెతో కలిసి ప్లెయిన్స్ బోరోలోని ఓ ఇంట్లో నివసిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 4వ తేదీన సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో ప్లెయిన్స్‌బోరో పోలీస్ డిపార్ట్‌మెంట్) కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. అందులో తేజ్ ప్రతాప్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే తేజ్‌ప్రతాప్ కుటుంబం నివసించే ఇంటికి చేరుకున్నారు. అక్కడ నలుగురూ విగతజీవులై కనిపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరి మృతికిగల కారణాలు తెలియరాలేదు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష

గ్రామంలోని కార్పొరేట్ తరహా వైద్యం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్..... జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర.

సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసిన జగనన్న

సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు,మండల కన్వీనర్ బాల గురువారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు దేవన బోయిన మధు, మాజీ మండల కన్వీనర్ నాగభూషణం, పుల్లయ్య తదితరులు.

డుమ్మా కొట్టిన స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు వైసిపి నేతలు.

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని విరువూరు గ్రామ సచివాలయ పరిధిలో శనివారం నాడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక మండల ఎంపీడీవో చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో మండల వైద్యాధికారులు కరిష్మా, ఆయేషా నేతృత్వంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు, మండల కన్వీనర్ బాల గురువారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు దేవన బోయిన మధు, మాజీ మండల కన్వీనర్ గుంటుపల్లి నాగభూషణం, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం ద్వారా ప్రజలందరకు అవసరమైన కార్పొరేట్ తరహా వైద్య సేవలను ఉచితంగా నేరుగా ప్రజలకు అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఏం ముఖ్యమంత్రి చేయనటువంటి బహుత్రా కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల వద్దకే పరిపాలన భాగంగా సచివాలయ, రైతులకు రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రజలందరికీ నేరుగా వైద్య నిపుణులను క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి పంపించి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించుటకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రముఖ వైద్య నిపుణులు ద్వారా వైద్య పరీక్షలు తో పాటు అవసరమైనటువంటి మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నవరత్నాలు, జగనన్న తోడు, జగనన్న చేయూత, తదితర సంక్షేమ కార్యక్రమాలు స్థానిక వాలంటీర్ ఆధ్వర్యంలో నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రజలందరూ భవిష్యత్తులో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని మరో సారీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ బాల గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు ప్రజలందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండే విధంగా చూడాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి అవసరమైన వైద్య సేవలను ప్రభుత్వం నేరుగా క్షేత్రస్థాయిలో వైద్య నిపుణులను పంపించి వైద్య పరీక్షలతో పాటు వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం గ్రామీణ ప్రజలు వైద్యం కొరకు పామూరు నెల్లూరు ఉదయగిరి తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నేటి వరకు ఉండేదని అటువంటి పరిస్థితి ఉండకూడదని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నేరుగా ప్రజల వద్దకు వైద్య నిపుణులు పంపించి వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని ఇది ప్రజలందరూ గుర్తించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని హామీలు నెరవేర్చి నేడు అత్యధికంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం నియోజకవర్గంలో మళ్లీ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అందుకు నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ వైఎస్ఆర్సిపి గెలుపు కోసం కృషి చేసి మళ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ తో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు.

**డుమ్మా కొట్టిన స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు అనుబంధ సంఘ నాయకులు తదితరులు**





రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కృషి చేస్తూ ఎంతోమంది నిరుపేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించడం మంచి కార్యక్రమం అని పలువురు స్థానికులు అంటున్నారు అయితే ఇటువంటి మంచి కార్యక్రమానికి స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక వైసిపి నేతలు సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొనడంతో ఒక ఎంత గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత మంచి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకుంటున్న సందర్భంలో స్థానిక నేతలు పాల్గొనడం రాజకీయ విభేదాల, పార్టీపై అసంతృప్తి, ఇంకేమైనా కారణాల అని పలువురు స్థానికులు చర్చించుకుంటున్నారు. స్థానిక నేతలు రాకపోయినా, ఏర్పాట్లు పరిశీలించకపోయిన ఈ యొక్క కార్యక్రమాన్ని మండల ఎంపీడీవో చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడమే కాకుండా కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా కృషి చేశారు. అనంతరం ఎంపీడీవో చేవూరి శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం వైద్య సేవలు నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి మండల వైద్యాధికారి కరిష్మా, ఆయేషా పర్యవేక్షణలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు కోటేశ్వరరావు, జనరల్ వైద్య నిపుణులు భారతి, ఊపిరితిత్తుల్లో నిపుణులు దిలీప్, కీళ్లు ఎముకలు వైద్య నిపుణులు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు. అందువలన సచివాలయ పరిధిలోని ప్రజలందరూ తమ ఆరోగ్య సమస్యలను వైద్య నిపుణులు చేత పరీక్షించుకొని అవసరమైన మందులు ఉచితంగా పొందాలని కోరారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలో మొత్తం 390 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు.అంతేకాకుండా ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చినటువంటి ప్రజలకు అధికారులకు సిబ్బందికి అందరికి అవసరమైన సౌకర్యాలతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సహాయ సహకారాలు అందించిన వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కాంతితో క్రాంతి – వైసీపీ గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ నర్సారెడ్డి.

**శ్రీ చక్ర ఉదయగిరి వింజమూరు**

ఉదయగిరి నియోజకవర్గం లో వింజమూరు మండలంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు ఆయన నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం చేపట్టారు. అలాగే వింజమూరు మండల మాజీ కన్వీనర్ నర్సారెడ్డి కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంతులూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చీకటి ప్రభుత్వ నడుస్తుందని ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచకం అకృత్యాలు భౌతిక దాడులు అక్రమ కేసులు ఇలా అనేక విధాలుగా ప్రజలను ప్రతిపక్ష నాయకులను కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. కేవలం రాష్ట్రంలో నామమాత్రపు సంక్షేమ కార్యక్రమాలు అమలుపరుస్తూ ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో అంతకు మూడింతలుగా ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఇది ప్రజలు గుర్తించారని తెలిపారు. రాజకీయ కక్షలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతి జరకపోయినా జరిగినట్టుగా సృష్టించి అక్రమ కేసు బనాయించి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించారని అన్నారు. దేశంలోనూ అంతర్జాతీయంగానూ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఒక విజనరీ కలిగిన నేత భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉన్నటువంటి నేతను సైకో జగన్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి ఎన్ని అరాచకాలు చేసినా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, బెదిరేది లేదని అంతకు రెండింతలు బలంగా ఈ వైసీపీ ప్రభుత్వంపై పోరాడడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ఈ సైకో ప్రభుత్వానికి ఈ సైకో జగన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుస్తుందని తెలిపారు. అలాగే వింజమూరు మాజీ మండల కన్వీనర్ నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన వైసిపి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని ఈ యొక్క నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా వేదిక కూల్చివేత నుంచే మొదలు రాష్ట్రంలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు అక్రమ కేసులు ఇలా అనేక విధాలుగా అన్ని రంగాల వారిని అన్ని వర్గాల వారిని వేధించడమే పనిగా పెట్టుకొని రావణ రాజ్యం పాలిస్తున్నారని అన్నారు. ఇటువంటి రావణాసురుడు ని రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని లేకపోతే భవిష్యత్తులో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లి ప్రజలకు భవిష్యత్తు లేని రాష్ట్రంగా మిగిలిపోతుందని తెలిపారు. కేవలం రాజకీయ కక్షలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును ఆక్రమ కేసు బనాయించి సిఐడి అధికారులను అడ్డం పెట్టుకొని ఇటువంటి అక్రమాలకు పాల్పడి ఒక విజనరీ కలిగిన నేతను చీకట్లో బంధించారని అన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరిందని రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుస్తుందని అలాగే ఉదయగిరి నియోజకవర్గం లో మాజీ శాసనసభ్యులు వెంకట రామారావు అఖండ మెజారిటీతో గెలిపించుకొని మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తామని తెలియజేశారు.



# కాంతితో క్రాంతి నిరసన తెలిపిన చెంచల బాబు యాదవ్

**శ్రీ చక్ర నెల్లూరు**

ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ నెల్లూరులోని ఆయన కాంతి తో క్రాంతి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యావత్ రాష్ట్రం మొత్తం దేశం మొత్తం అలాగే అంతర్జాతీయంగానూ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నిరసన తెలియజేస్తూ సంఘీభావం తెలుపుతున్నారని అన్నారు. దేశంలోనూ ప్రపంచంలోనూ ఒక విజనరీ కలిగిన నేత ఎవరైనా ఉన్నారు అని అంటే అది ఒక్క మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అని యావత్ ప్రపంచం మొత్తం కొనియాడుతున్నారని తెలిపారు. అటువంటి నాయకుడును రాజకీయ కక్షలో భాగంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జ్యుడీషియల్ రిమాండ్ పంపించారని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఈ సైకో జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా త్వరలో వస్తారని తెలిపారు. ఎప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని తన తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టి మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా



ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రవీంద్రబాబు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంతితో క్రాంతి ..చీకటి ప్రభుత్వం తరిమికొట్టాలి

**శ్రీ చక్ర ఉదయగిరి కొండాపురం**

కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకారం హైదరాబాదులోని తన నివాసంలో కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చీకటి పాలన సాగుతుందని అన్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా వేదిక కూల్చివేత మొదలు రాష్ట్రంలో అన్ని వర్గాలపై దాడులు అక్రమ కేసులు లైంగిక వేధింపులు దౌర్జన్యాలు ఆక్రమాలు పరాకాష్టకు చేరాయని అన్నారు. దేశంలోనే 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఏనాడు ఏ అవినీతి మచ్చలేని నాయకుడిగా దేశ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు దిక్సూచిగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి అహన్యసులు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అటువంటి నాయకుడు కేవలం రాజకీయ కక్షలో భాగంగానే స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిఐడి అధికారులను అడ్డం పెట్టుకొని అవినీతి జరక్కపోయినా జరిగినట్టుగా సృష్టించి అక్రమ కేసు బనాయించి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించారని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వం అరాచకాలు పరాకాష్టకు చేరాయని అందువలన ఎటువంటి దుర్మార్గమైన పనులకు పూనుకుంటుందని అన్నారు. కానీ ఎన్ని అరాచకాలు ఎన్ని అక్రమ కేసులు బరాయించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం వల్లే తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలు రాష్ట్ర ప్రజలు మొత్తం గమనిస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గం లో



అఖండ మెజారిటీతో మాజీ శాసనసభ్యులు వెంకట రామారావును గెలిపించుకోవడంతోపాటు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఉదయగిరిని గెలిపించి కానుక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంతితో క్రాంతి నిరసన తెలియజేసిన మాగంటి శాంతి

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని తూర్పు బాయ మడుగుల గ్రామంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాగంటి శాంతి ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్షలో భాగంగానే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేపట్టారని ఆయన ఏనాడు అవినీతికి పాల్పడకపోయినా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతికి పాల్పడినట్టు సృష్టించి అక్రమ కేసు బనాయించి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇటువంటి అరాచకాలు ఎన్ని చేసినా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎదురండి అంతకు రెండింతలో పోరాడుతారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్ని అరాచకాలు సృష్టించిన ఎన్ని ఆక్రమ కేసులు బనాయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎదురండి పోరాటానికి సిద్ధంగా ఉంటారని అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్ని అరాచకాలు చేసిన ఎన్ని అక్రమ కేసులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా తిరిగి మళ్లీ బయటికి వస్తారని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో 160 సీట్లు పైగా కైవసం



చేసుకుని రాష్ట్రంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# కాంతితో క్రాంతి నిరసన తెలిపిన పలువురు తెలుగుదేశం నేతలు

**శ్రీ చక్ర ఉదయగిరి కొండాపురం వింజమూరు**

వింజమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాములపాటి మాల్యాద్రి తన నివాసంలో కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. అలాగే కొండాపురం మండలంలోని సీనియర్ నాయకులు తిరుపాలు నాయుడు, దామెర నాయుడమ్మ, కార్యకర్తలు ,మన్నం తిరుపతి నాయుడు, ఉప్పు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండాపురం మండల ఐటీడీపీ కన్వీనర్ వేమూరు బాలకృష్ణ తన్నివాసంలో కాంతితో క్రాంతి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ని ఖండిస్తూ కాంతితో క్రాంతి

మండల తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ.

**శ్రీ చక్ర ఉదయగిరి జలదంకి**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా ..ఉదయగిరి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జలదంకి మండల తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి కొవ్వొత్తులతో భారీగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. పై కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు, మండల కమిటీ నాయకులు, జనసేన నాయకులు, మరియు 17 పంచాయతీల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టుకు



నిరసనగా సంఘీభావం తెలిపారు.

# మేఘమా... కరువవే!

వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు

ముందు మురిపించి తర్వాత ముఖం చాటేసిన వరుణుడు

మూడుముఖం పడుతున్న మొక్కలు

పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు

**శ్రీ చక్ర మర్రిపాడు**




వాన కాలం సీజన్ ప్రారంభంలో నైరుతి రుతుపవనాలు మురిపించి వరునుడు మాత్రం కరుణించలేదు. మొదట్లో కురిసిన వర్షాలకు పలుచోట్ల రైతులు పొగాకు మొక్కలు, మిరప నాట్లు వేశారు. నాట్లు వేసిన తర్వాతవానదేవుడు ముఖం చాటేయడంతోవేసిన పంటలను కాపాడుకునేందుకురైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు నెలలుగా మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియక వేసిన మొక్కలు వాడు మొఖం పట్టాయి. రైతుల వర్షం కోసం ఎంతో ఆశతోఆకాశం వైపు చూస్తున్నారు.నల్లని మబ్బులు కమ్ముకోచ్చి భారీ వర్షం కురిసేటట్లుగా వాతావరణం మారిన చినుకు రాలడం లేదు. మండలంలో అంతంత మాత్రమే వర్షాలు కురిశాయి. ఈ సీజనల్ లో తేలికపాటి చినుకులు తప్ప ఇంతవరకు మండలంలో ఎక్కడ భారీ వర్షం కురవలేదు. చిన్నపాటి చినుకులతో పంటలను ఏ విధంగా కాపాడుకోవాలని రైతులు ఆవేదన చెందుతున్నారు.

దుక్కులు దున్ని ఎదురు చూస్తున్నాం

గత ఏడాది అయితే ఇప్పటికే మొక్కలు వేసాం. ఈసారి ఇప్పటివరకు వర్షం కురవలేదు. దుక్కులు దున్ని వరుణ దేవుడి కోసం ఎదురు చూస్తున్నాం. పొగనారు మడి ఎక్కువ కాలం అవి ఎత్తు పెరిగి పోతున్నడంతో దిక్కుతోచని స్థితిలో వాన దేవుడి కోసం ప్రార్థిస్తున్నాం.

– భూమిరెడ్డి.నారాయణ రెడ్డి
పొగాకు రైతు

# బావిలో యువకుడి మృతదేహం లభ్యం



**శ్రీచక్ర కావలి**

నెల్లూరు జిల్లా కావలి పట్టణ పరిధిలోని పాతూరు సమీపంలోని అక్కమ్మ బావిలో శనివారం నాడు యువకుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కావలి పట్టణానికి చెందిన,గుమ్మడి శ్రీకాంత్, అను యువకుడు వృత్తి రీత్యా, ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడని పోలీసులు తెలిపారు. ఇటీవలే అతని తల్లిదండ్రులు కూడా మృతి చెందటంతో, గత కొంతకాలంగా, ఆ బావి వద్దనే కూర్చునే వాడని, వారు వివరించారు. ఇదే క్రమంలో అతను ఆత్మహత్య కు, పాల్పడ్డాడా లేక ప్రమాదవ శాత్తు బావిలో పడి చనిపోయాడా అనే కోణంలో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,తెలియజేసారు.

# నేడు, రేపు జిల్లాలో నాగబాబు పర్యటన




**శ్రీచక్ర నెల్లూరు**

నెల్లూరు జిల్లా లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో, రెండు రోజులపాటు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పర్యటించనున్నట్లు శనివారం నాడు ఆ పార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజిత్ బాబు విలేకరుల సమావేశం లో, తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకుగాను, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆదివారం మరియు సోమవారం నాడు, నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు,కృష్ణా రెడ్డి, కొట్టే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
రాజమండ్రి

## ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసకు అభినందనలు తెలిపినవైసిపి నాయకులు



**వీరవాసరం అక్టోబర్ 7 శ్రీచక్ర**

భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు ప్రభుత్వం విప్ పదవి ఇచ్చిన సందర్భంగా శనివారం వీరవాసరం మండలం రాయకుదురు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కట్రెడ్డి రాంబాబు, చింతల కోటిగరువు గ్రామ ఉప సర్పంచ్ దాసరి మహాలక్ష్మి మాణిక్యం, యర్రింకి కొండ కాకిలేటి సీతారాముడు, దారపు రెడ్డి సత్యనారాయణ కాకిలేటి బాసు, దాసరి శ్రీ రంగనాయకులు,, మీసాల రాజేష్, ముంగండ నాగేశ్వరరావు తదితరులుఅభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ అధికారుల ఒత్తిడి కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఆశా వర్కర్ కృపమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి




**భీమవరం అక్టోబర్ 7 : శ్రీ చక్ర**

ప్రభుత్వ అధికారుల ఒత్తిడి కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఆశ వర్కర్ కృపమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని, 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం భీమవరంలో తాలూకా ఆఫీస్ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేశారు. ఆరోగ్య సురక్ష పేరుతో ఆశా కార్యకర్తలను ఇష్టానుసారం ఒత్తిడికి గురి చేయడం వల్లనే ఆశా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోతున్నారని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎస్ లారెన్స్ కుమారి డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన చేస్తుంటే నిర్బంధాన్ని ప్రయోగించి గొంతు నొక్కాలని చూడటం దారుణమైన విషయమన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వాన్ని అరెస్టు చేసి విజయవాడ టౌన్ లో ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పకుండా అయోమయాన్ని క్రియేట్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే ఇలా చేస్తుంటే ఇంకెవరికి చెప్పుకోవాలని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడానికి అహర్నిశలు పనిచేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా ఒత్తిడికి గురిచేస్తూ ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తుందని అన్నారు. తక్షణమే కృపమ్మ కుటుంబాన్ని ఆదుకోవడానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలి, ఆశ వర్కర్లపై పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి వాసుదేవరావు, రాజేశ్వరి, కుమారి, అన్నపూర్ణ, వరలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల ప్రమాద భీమా కేసులుకు సంబంధించి.

ఈనెల 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్.



**భీమవరం అక్టోబర్ 7 శ్రీచక్ర**

ఉమ్మడి జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల మేరకు భీమవరం 3వ అధనపు జిల్లా కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న మోటార్ వాహనాల ప్రమాద భీమా కేసులు (ఎం.వి. ఓ.పి), సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ నందు పెండింగ్ లో ఉన్న భూ నష్టపరిహారం (ల్యాండ్ ఎక్విజిషన్) కేసులు రాజీ చేసుకొనుటకు ప్రత్యేక లోక్ అదాలత్ ను ఈ నెల 21 వ తారీకు న నిర్వహించనున్నట్లు ,అధనపు జిల్లా న్యాయమూర్తి మరియు చైర్ పర్సన్ పి. శ్రీ సత్యా దేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని కక్షిదారులు తమ న్యాయవాదులను సంప్రదించి త్వరితగతిన కేసుల నుండి విముక్తి పొందుటకు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను ఉపయోగించు కోవలసినదిగా భీమవరం 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి మరియు చైర్ పర్సన్ పి. శ్రీ సత్యా దేవి తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజల కోరిక మేరకు అభివృద్ధి పనులు...

గడపగడపకు నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు..

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్...

**భీమవరం, అక్టోబర్ 7 శ్రీచక్ర**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం ఎల్ వి ఎన్ పురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు నుండి 20 లక్షల తో గ్రామంలో నిర్మించిన ఐదు ఇంటర్నల్ సిసి రోడ్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటుగా క్షేత్రస్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది అన్నారు. అంతేకాకుండా ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్లను, డ్రైనులను నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ఎక్కువ శాతం ఇంటర్నల్ రోడ్లు అవసరం అవుతున్న దృష్ట్యా గడపగడపకు మన ప్రభుత్వానికి సంబంధించిన నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజల కోరిక మేరకు, వారి సూచనల మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాల అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. కరోనా రెండు సంవత్సరాలు పాటు అన్ని రంగాలను దెబ్బతీసిందని, కరోనా అనంతరం అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని సూచించారు. గ్రామాలలో నివసించే ప్రజలు ప్రభుత్వం ద్వారా పొందే సేవలకు సంబంధించి మండల కేంద్రాలకు అనేక వ్యయ ప్రయాసాలకోర్చి వెళ్లకుండా, వారి ఇంటి ముందుకే అధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను నిర్ణీత గడువులోగా అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో గ్రామంలోని ప్రజలు రోడ్డు లేకుండా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఈ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఇంటింటికి తిరిగి వారు కోరుకున్నట్లుగా రోడ్లు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు,



ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ డిఇ జి స్వామి నాయుడు, గ్రామ సర్పంచ్ కేతా నాగబాబు, ఎంపీటీసీ వీరవల్లి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు పెచ్చేటి పవన్, కొల్లి శ్రీనివాస్, కుడిపూడి సత్యనారాయణ, బొంతు శ్రీనివాస్, ఇల్ల రాంబాబు, వీరవల్లి శ్రీనివాస్, దొంగ శ్రీనివాస్, కోయిల గడ్డ బాల మురళి, కండిబోయిన బాబురావు, రామని వనమ రాజు, కోమటి రాంబాబు, నా మన మహేష్, అనా కోడేరు రవిరాజు, కొట్టి కుటుంబరావు, కొప్పర్తి సత్యనారాయణ, తిరుమాని ధనుంజయ, చేపల పెదకాపు, నాగిడి పాలెం సర్పంచ్ నాగిడి నారాయణస్వామి, దిరుసుమర్రు గ్రామ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలి

ప్రజలకు అందుబాటులోనే వైద్య సేవలు....

ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, అక్టోబర్ 7 శ్రీ చక్ర**

ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాల్సి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. భీమవరం మండలం ఎల్ వి ఎన్ పురం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ వృత్తిరీత్యా నిత్యం బిజీ బిజీగా ఉంటూ చిన్నపాటి అనారోగ్య సమస్యలు కూడా పట్టించుకోకుండా అశ్రద్ధ చేస్తున్న నేపథ్యంలో ఆ చిన్నపాటి అనారోగ్య సమస్యలు పెద్ద అనారోగ్య సమస్యలుగా తయారవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడానికి వాలంటీర్లు, ఆశ వర్కర్లను, వైద్య సిబ్బందిని ఇంటింటికి పంపి వారి ఆరోగ్య భద్రతను పరిరక్షిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిల తో పాటుగా వైయస్సార్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ హెల్త్ క్లినిక్లలో ప్రజలు తమకు అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చునని అన్నారు. అదే మాదిరిగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో తమ అనారోగ్య సమస్యలను వైద్యులకు వివరించి అక్కడికక్కడే వైద్య సేవలు పొందవచ్చని, ఉచితంగా కూడా మందులు ఇస్తారని పేర్కొన్నారు. అవసరం అనుకుంటే రోగులను వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం



అమలులో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించి అక్కడ వారికి సంబంధిత ఆపరేషన్ కూడా చేయించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, కుటుంబంలోని ప్రతి ఒక్కరు కూడా తమకు అవసరమైనప్పుడు ప్రభుత్వ వైద్య సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు.

# మోడి ప్రభుత్వం నిరంకుశ పోకడలను అవలంబిస్తోంది

**భీమవరం అక్టోబర్ 7 శ్రీచక్ర**

సిపిఎం పార్టీ కార్యాలయం మెంటేవారితోటలో జిల్లా కమిటీ సమావేశం జె.ఎన్.వి గోపాలన్ అధ్యక్షతన శనివారం%దీ%జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం నిరంకుశ పోకడలను అవలంబిస్తోందని, లౌకకవాదాన్ని నాశనంచేసి ఫాసిస్టు విదానాలను తీసుకు వస్తుందని మంతెన సీతారం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు సిపిఎం పార్టీ రాజకీయ ప్రత్యామ్నాయ ప్రచారంలో బాగంగా రెండు బస్సు జాతాలను నిర్వహిస్తోందన్నారు. ఒకటి ఈ నెల 26 శ్రీకాకుళం మందస నుండి ప్రారంభమై నవంబరు 3న విజయవాడకు ఈ జాతా మన జిల్లాకు ఈ నెల 31 రాజోలు మీదుగా చించినడా చేరుకుని నంబరు 2న ఉండి ఆకివీడు మీదుగా కృష్ణా జిల్లాకు వెళ తుందన్నారు. బస్సుజాతాను ప్రజలు కార్యకర్తలు, మేధాలువులు పాల్గొనాలని ప్రభుత్వ నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని మంతెన సీతారాం పిలుపునిచ్చారు. నవంబరు 7న విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలంతా పాల్గొనాలని అన్నారు. జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ ఇందన, గ్యాస్, వంటనూనె, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధురలు విపరీతంగా పెరిగిపోయాయి సామాన్యులపై భారాలు తగ్గించాల్సి రాష్ట్ర ప్రభుత్వం మోడి విధానాలను తలొగ్గి విద్యుత్ చార్జీలు,పన్నులు రూపంలో సామాన్య జనాలపై ఇంకా



బారాలు మోపుతున్నారని అన్నారు. పెంచిన విధ్యుత్చార్జీలను,నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# యర్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు

**ప్రత్తిపాడు, అక్టోబర్ 7 (శ్రీ చక్ర)**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది బీపీ,షుగర్,ఈసీజి వంటి పలు ఆరోగ్య పరీక్షా విభాగాలు ఏర్పాటు చేశారు.నాయకులు సైతం బీపీ,కంటి తదితర పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్రెడ్డి ప్రజల కోసం ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ ప్రారంభిస్తే సీఎం జగన్మోహన్రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల కోసం ఫ్యామిలీ డాక్టర్స్,విలేజ్ క్లినిక్స్,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా



ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని కొనియాడారు. గ్రామ ప్రజలు తమకు వైద్య సేవలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిన్నారావు,ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, ఎంఇఓ2 వరలక్ష్మి, వైసీపీ నాయకులు బొడ్డు కృష్ణ ,రామిశెట్టి రమణ,గుల్లంపూడి గంగాధర్,నీరుకొండ అర్జునరావు, దాసరి రమేష్,అడపా దుర్గా ఈశ్వరరావు,తోట గంగాధర్, భీశెట్టి స్వామి,బుద్ద గణేష్, వార్డు మెంబర్లు,పి హెచ్ సి,104, సచివాలయం సిబ్బంది,ఆశా వర్కర్లు,ఏ ఎన్ ఎమ్ లు,అంగన్ వాడీ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకి నిరసన

**శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ( శ్రీచక్ర ) :**

శ్రీకాళహస్తి తెలుగు దేశం పార్టీ ఆఫీస్ నందు , రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి, నెమళ్ళూరు బుజ్జి , చంద్రబాబునాయుడు గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ శ్రీకాళహస్తిలో టీడీపీ నేతలు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 29వ రోజుకు చేరాయి. ఈ నేపథ్యంలో నేడు బాబుతో మేము సైతం నిరాహారదీక్ష (నిరసన) ను రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కొనసాగాయి, ఈ కార్యక్రమంలో కళాకారులు నృత్యాలతో,ఆటపాటలతో, వాయిధ్య కళాకారులు, డప్పు కళాకారులు వినూత్న రీతిలో కళాకారులు తమ నిరసనను వ్యక్తం చేశారు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి మరియు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ...వైసిపి పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని దుయ్యబట్టారు. చంద్రబాబును కక్షపూరితంగా అరెస్టు చేశారని, దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించి బాసటగా నిలవాలని తెలిపారు,కక్షపూరితంగా రాజకీయాల్లో అక్రమ అరెస్టులు చేస్తున్న జగన్ను ఇంటికి సాగనంపేందుకు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు నడుం బిగించాలని తెలిపారు. తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల అయ్యే వరకు ఈ నిరసన దీక్షలు కొనసాగుతూనే ఉంటాయని, రానున్న ఎన్నికలలో చంద్రన్నకు మద్దతుగా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని, ప్రజలు చంద్రన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. చిన్నారులు వెన్నెల రెడ్డి, నేత్ర సౌజన్య రెడ్డి వారి క్లాసికల్ నృత్యంతో చక్కని అభినయాన్ని ప్రదర్శించారు.

అలాగే చక్కని కంఠంతో వెంకటేష్ తన గానాలతో అలరించి తన నిరసనను తెలిపారు. అలాగే వాయిధ్య కళాకారులు, డప్పు కళాకారులు తమ ప్రతిభను నిరసన రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గెడిపూడి విజయ కుమార్,తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు గుమ్మడిపూడి దశరధాచారి, రెడ్డివారి గురువారెడ్డి, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపి, పార్లమెంటు కోశాదికారి కంఠా రమేష్, పార్లమెంటు ఎస్టీ విభాగం అధ్యక్షులు మాసారపు సుబ్బయ్య, పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కాళహస్తి మండలం సుబ్రమణ్యం నాయుడు, వన్నెకుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు మిన్నల్ రవి, ఎస్సి విభాగం భాస్కర్, పార్లమెంటు ఎస్సి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి మెరిమి వెంకట సుబ్బయ్య, మాజీ రాష్ట్ర విద్యార్థి సమైఖ్య కార్యదర్శి డాఎంఎ ఉమేష్ రావు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు గురప్ప




శెట్టి, మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ డివి నారాయణ, మాజీ టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ షేక్. ఖాదర్ భాషా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, పట్టణ బిసి విభాగం అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, మునిరాజా యాదవ్, పార్లమెంటు బిసి విభాగం కార్యదర్శి యమ్ యస్ రెడ్డి,జగన్నాథం రెడ్డి, వెంకటేష్ చౌదరి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, తెలుగు యువత వంకాయల సిద్దులయ్య, గణేష్ గాండ్ల, సాంస్కృతిక విభాగం వెంకటేష్, తెలుగు యువత సాయి నాయుడు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతమ్మ, ఇందిరా పవర్, దుర్గ, చంద్రకళ, అనూష, అములు, అమరావతి, రిజ్వానా, మమత, మిర్జా, అశోక్, పవన్, మణికంఠ,రఫి, రమేష్, పూల శేఖర్, బాలయ్య, సులేమాన్, దారా పాండు, సుధాకర్, ప్రభాకర్, మణి, ధనంజయనాయుడు, సురేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన న్యాయమూర్తులు

**శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ( శ్రీచక్ర ) :**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు సముదాయం రెవెన్యూ అధికారులతో సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో 12 వ అదనపు జిల్లా జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్ , శ్రీకాళహస్తిసివిల్ జడ్జి బేబీ రాణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, ప్రభుత్వం న్యాయవాదులు దశరథ రామ్ రెడ్డి, శేఖర్, శ్రీకాళహస్తి తొట్టంబేడు తాసిల్దార్ లు ఏర్పేడు కేవీపీ పురం డిప్యూటీ తహసీల్దారులు మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.న్యాయమూర్తులు మాట్లాడుతూ......రాబోవు అక్టోబర్ 21 వ తేదీన జరిగే ప్రతేక లోక్ అదాలత్ విజయవంతం చేయాలని అలాగే రెవిన్యూ కేసులు, ఎల్ ఏ ఓ పీ ( భూమి కబ్జా) కేసులు సంబంధించి మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసుల నుంచి ఉపశమనం పొందాలన్నా రు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవడానికి సహకరిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలని, "రాజీమార్గమే రాజ మార్గంగా" ఎన్నుకొని ఎక్కువ కేసులని పరిష్కరించడానికి దోహద పడాలని కోరారు.ఈ లోక్ అదాలత్ కి కోర్టులో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసుల్లో కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో వాటిని రాజమార్గంలో పరిష్కరించడానికి సమిష్టి కృషి



అవసరమని తెలిపారు.మరియు సబ్ జైల్లో అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ గారి ఆధ్వర్యంలో జైల్ లోక్ అదాలత్ నిర్వచించారు. రిమాండ్ ఖైదీలతో మాట్లాడుతూ సమస్య ఏవైనా ఉంటే జైల్ లోక్ అదాలత్ లో తెలిపితే మీ సమస్య త్వరతిగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

# అండర్ 14 అండర్ 17 లో జిల్లా స్థాయికి డాక్టర్ కిషోర్ రత్నం స్కూల్ విద్యార్థులు

**శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ( శ్రీచక్ర ) :**

శ్రీ కాళహస్తి పట్టణంలో బాలురు ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ లో డాక్టర్ కిషోర్ రత్నం స్కూల్ విద్యార్థులు అండర్ 14 అండర్ 17 విభాగంలో ముగ్గురు విద్యార్థులు, జే. భరత్, పి. ధీరజ్ కుమార్, జె. ప్రేమ్, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. తిరుపతి పట్టణంలో నిర్వహించబడిన రోలర్ స్కేటింగ్ అండర్ 11 లో 500 మీటర్లు రింక్– జె. కమలేష్ , సిల్వర్ మెడల్ 1000 మీటర్స్ రింక్– లో గోల్డ్ మెడల్ సాధించాడు రోలర్ స్కేటింగ్ లు అండర్ 14 నందు జే.అఖిలేష్ 500 మీటర్స్ రోడ్ లో బ్రా జ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ శ్రీ డాక్టర్ కృష్ణ కిషోర్ , శ్రీమతి వాసంతికిషోర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ యన్.కిరణ్ కుమార్ మేనేజర్ దైవాజ్ఞచారి పి.ఈ.టి రవికుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు



# ఆదరణతో కులవృత్తులకు చంద్రన్న ప్రోత్సహం

## కులవృత్తులను కూల్చిన వైసిపి
## వెలి వృత్తులు ఎన్నీ వున్న కులవృత్తికి సాటిరావు అని చాటి చెప్పిన చంద్రబాబు
## కూర్చుడానికి కుర్చులు లేని కార్పోరేషన్న

**చంద్రగిరి,అక్టోబర్ 7 (శ్రీచక్ర)**

సమాజ జీవనానికి పట్టుగొమ్మలైన కులవృత్తులను వైసిపి ప్రభుత్వం కూల్చివేసిందని మేదర సంఘం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ ను నిరసిస్తూ చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద మండల పార్టీ నాయకులు చేపట్టిన 28 వ రోజు రిలే నిరాహారదీక్షలకు మేదర వృత్తి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు పలికారు. వారితో పాటూ చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మేదర కుల సంఘం వారు మాట్లాడుతూ వెలివృత్తులు ఎన్ని ఉన్నా కులవృత్తికి సాటి రావని చంద్రబాబు నాయుడు తమ కులవృత్తులకు ఎంతగానో ప్రాముఖ్యమిచ్చారని గుర్తు చేశారు. అన్ని కులవృత్తులకు ఆదరణ పథకం ద్వారా అవసరమగు పరికరాలను ఇచ్చి ఆదుకున్నారని చెప్పారు. టిడిపి హయాంలో కులవృత్తులకు చేదోడు వాదోడుగా ప్రోత్సాహకాలు అందేవని తెలియజేశారు. మేదర కులస్తులైన తమకు అతి చౌకగా బుట్టలు అల్లు కోవడానికి అవసరమగు వెదుర్లను ఇప్పించేవారని వివరించారు. తాము అల్లిన వస్తువులను తిరిగి అమ్ముకోవటానికి ఎంతో సౌలభ్యం కల్పించారన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారాన్ని చేజిక్కించుకున్న జగన్ మాలాంటి కులవృత్తుల పైన కసి పెంచుకొని కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ కార్యాలయాలలో కనీసం కూర్చునే దానికి కుర్చీలు కూడా లేకుండా చేసిన కుల వృత్తుల ద్రోహి వైసిపి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వైసిపి కి 2024 ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పటానికి రాష్ట్రంలోని అన్ని కులవృత్తులు సిద్ధంగా ఉన్నారు. తమకు ఎన్నో ప్రయోజనాలు కల్పించిన చంద్రబాబును అరెస్టు చేయటం తామంతా జీర్ణించుకోలేక పోతున్నామని తెలిపారు. వైసిపి అరాచకాలపై తమ నిరసన గళాన్ని వినిపించడానికి అవకాశం కల్పించిన చంద్రగిరి మండల టిడిపి శ్రేణులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పులివర్తి నాని మాట్లాడుతూ టీడీపీ పాలనలో కులవృత్తుల నుంచి ఎంతోమందిని గుర్తించి ఉన్నత పదవులు కట్టబెట్టరని గుర్తు చేశారు. నేటి పాలనలో దైవ సమానమైన కుల వృత్తులను పూర్తిగా అణగదొక్కాని తెలియజేశారు. తాము తప్ప ఈ రాష్ట్రంలో ఏ వృత్నుల వారు సంతోషంతో వుండకూడదన్న ఏకైక లక్ష్యంతో సైకో జగన్ పాలన సాగుతున్నట్లు చెప్పారు. పలువురు కులవృత్తుల నాయకులను అక్రమ కేసులుతో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. నేడు కులవృత్తులకు అవసరమగు ముడి సరుకు దొరకటం కష్టంగా మారిందని, తయారు చేసిన వస్నులకు మార్కటటింగ్ సౌకర్యం కల్పించడంలో జగన్ అండ్ కో పూర్తిగా చేతులెత్తేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు కులవృత్తులకు ఎంతో గుర్తింపునిచ్చి, అగ్రదేశాల అధిపతులు సరసన కూర్చోబెట్టరని గుర్నచేసారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నో రకాల కులవృత్తుల వారు ఉన్నారని వారంతా కూడా ప్రస్తుత పాలనలో ఎన్నో కష్టాలకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కులవృత్తులు చెప్పుకోలేనంత బాధలలో ఉన్నారని తెలియజేశారు. అందరం కలిసి 2024 ఎన్నికలలో టిడిపిని గెలిపించి తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకొని గత వైభవాన్ని తెచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన దీక్షలకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి చంద్రగిరి మండల టిడిపి సేవలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ నాయకులు, యువత, అభిమానులు పాల్గొన్నారు.



# కాలినడకన వచ్చే శ్రీవారి భక్తులకు అన్నదానం చేస్తున్న తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి



**తిరుచానూరు, అక్టోబర్ 7 (శ్రీచక్ర)**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి పవిత్ర మాసం పెరటాసి నెల సందర్భంగా తమిళనాడు నుంచి కాలినడకన మార్గంలో వచ్చే శ్రీవారి భక్తులు ముందుగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శించుకునే సమయంలో వేలాదిమంది శ్రీవారి భక్తులకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదానం చేస్తున్న తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి. అదేవిధంగా ప్రతి శనివారం శ్రీ పద్మావతి అమ్మవారిని కోసం దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి.యోగనందరెడ్డి, ముండ్లపూడి సర్పంచ్ సన్యాసి సురేష్ రెడ్డి (సూరి), తిరుచానూరు వార్డు మెంబర్ మునేంద్ర రాయల్, చంద్రశేఖర్ ఆజాద్ ఆర్ ఆర్ యూత్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసిన కలకత్తా శ్రీరామకృష్ణ మిషన్ పీఠాధిపతి వారు వారి శిష్య బృంద



**శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ( శ్రీచక్ర ) :**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి కలకత్తా శ్రీరామకృష్ణ మిషన్ పీఠాధిపతి స్వామి సుహితానంద జి మహారాజ్ మఠము ఉపాధ్యక్షులు , మరియు వారి శిష్య బృందం దేవస్థానం పాలక మండలి సభ్యులు కలిసి విచ్చేశారు వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు శ్రీ శుక బ్రహ్మాశ్రమ స్వామి శ్రీ స్వరూపానంద స్వామి వారు దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు.అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద పీఠాధిపతి వారిని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు .ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ మిషన్ వారి శిష్య బృందం రామకృష్ణ మిషన్ స్వామి సుకృతానంద జీ మహారాజ్ రామకృష్ణ మిషన్ ఆశ్రమ తిరుపతి రామకృష్ణ మిషన్ విజయవాడ స్వామి యోగిశానంద మారాజ్ హైదరాబాద్ రామకృష్ణ మఠం దేవస్థానం అధికారులు మరియు దేవస్థాన సిబ్బంది వేద పండితులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసిన మహా నంది దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు

**శ్రీకాళహస్తి అక్టోబర్ 7 ( శ్రీచక్ర ) :**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి శ్రీమహా నంది దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కె.మహేశ్వర్ రెడ్డి గారు కుటుంబ సభ్యులతో మరియు దేవస్థానం పాలక మండలి సభ్యులు కలిసి విచ్చేశారు వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులులి మరియు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం గురు దక్షిణామూర్తి వద్ద శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు,మరియు దేవస్థాన సిబ్బంది వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.



# నారావారిపల్లిలో టిడిపి నాయకులు నిరసన...

లతీష్ ఆధ్వర్యంలో "కాంతితో క్రాంతిలి అనే కార్యక్రమం...



**చంద్రగిరి 7 అక్టోబర్ (శ్రీచక్ర)**

నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులు నిరసిస్తూ కాంతితో క్రాంతి అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహించారు. రాత్రి 7 గంటల సమయంలో నారా చంద్రబాబునాయుడు స్వగ్రామం నారావారిపల్లెలో ఆయన స్వగృహం ముందు కాంతితో క్రాంతి అనే కార్యక్రమాన్ని గ్రామస్తుడు లతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నారావారిపల్లి గ్రామస్తులు కొవ్వొత్తులు సెల్ఫోన్ లైట్లు వెలిగించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహం ముందు కొవ్వొత్తుల చేతబట్టి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారా సుబ్రహ్మణ్యం నాయుడు , నారా నాగమణి తో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధమవుతున్న జగన్

**విజయవాడ, అక్టోబరు 7 (శ్రీచక్ర)**

వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.. అదే సమయంలో.. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు కూడా ఒకేసారి జరగబోతున్నాయి.. అయితే, ఈ సారి రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యంగా పెట్టుకుంది ఆ పార్టీ.. వై నాట్ 175.. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల నినాదం ఇదే.. ఎవరెవరు కలిసినా.. ఎంత మంది తనకు వ్యతిరేకంగా పోటీ చేసినా.. తనదే గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు. ఇదే సమయంలో.. ప్రజాప్రతినిధులను, నేతలను, శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు.. అందులో భాగంగా.. ఈ నెల 9న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సభ ఏర్పాటు చేశారు.. సుమారు 8 వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు..విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రతినిధుల సభకు వేదిక కాబోతోంది.. ఈ సభలోనే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇంచార్జులు, రీజనల్ కోఆర్డినేటర్లతో పాటు.. ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్మన్లు, పార్టీ జిల్లా, మండల స్థాయి నేతలు, అనుబంధ విభాగాల నేతలు కూడా ఈ ప్రతినిధుల సభకు హాజరుకాబోతున్నారు.. ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా కసరత్తు ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్.. ఎన్నికలకు ఎలా సిద్ధం కావాలనేది పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేయనున్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ క్యాంపైన్ ను క్షేత్ర స్థాయిలో తీసుకుని వెళ్లే విధంగా శ్రేణులను సమాయత్తం చేయటమే సమావేశ ఎజెండా ఉందంటున్నారు.

# రేవంత్ సినిమా మా దగ్గరుంది

**హైదరాబాద్, అక్టోబరు 7, (శ్రీచక్ర)**

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ సినిమా మా దగ్గర ఉంది.. చంద్రబాబు పని అయిపోగానే కాంగ్రెస్ గూటికి ఆయన వచ్చి చేరారు అంటూ ఓవైసీ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి జీవితమంతా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తోనే ముడిపడి ఉందని అసదుద్దీన్ కామెంట్స్ చేశారు. దశాబ్ధాల పాటు రేవంత్ రెడ్డి.. కిషన్ రెడ్డితోనే కలిసి తిరిగారని ఆయన ఆరోపించారు. ఒవైసీ కుటుంబం మహారాష్ట్ర నుంచి వచ్చిందని రేవంత్ రెడ్డి అంటున్నారు.. కానీ, తన తాత ముత్తాతలు హిందుస్తాన్‌లోనే పుట్టారని ఆయన క్లారిటీ ఇచ్చారు. నా పూర్వీకులు ఇక్కడ పుడితే నా దేశం ఇదే అనే హక్కు తనకు లేదా అని అసదుద్దీన్ ఓవైసీ అడిగారు.రాహుల్ గాంధీ అసలు ఎక్కడి నుంచి వచ్చారని అసదుద్దీన్ ఓవైసీ నిలదీశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న మాటలు ఆర్ఎస్ఎస్ నాలుక నుంచి వచ్చినవని అంటూ ఆయన దుయ్య బట్టారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో కిషన్ రెడ్డితో కలిసి రేవంత్ రెడ్డి పనిచేయడాన్ని తాను చూశానని అసదుద్దీన్ ఆరోపించారు. ఆయన ముందు ఏబీవీపీలో అటు నుంచి ఆర్ఎస్ఎస్ అక్కడి నుంచి బీజేపీలోకి వెళ్లినట్టు ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి దగ్గరకు వెళ్లమంటే అక్కడికి వెళ్లినట్టు తెలిపారు.. ఆయన పని అయిపోగానే కాంగ్రెస్‌లోకి వెళ్లాడని ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ తో సంబంధం లేదని చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తావా అని ఒవైసీ సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఎక్కడ పుట్టారో రేవంత్ చెప్పాలని అక్బరుద్దీన్ ప్రశ్నించారు

# క్రికెట్ బెట్టింగ్ జోలికెళితే కఠిన చర్యలు తప్పవు

**నంద్యాల్, అక్టోబరు 7, (శ్రీచక్ర)**

అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. ఐసిసి క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 100 కు సమాచారమివ్వాలని అయన విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# గ్రామాల అభివృద్ధి ఎక్కడ "చంద్రగిరి ఎమ్మెల్యే చెవన్నా"

ఒక్కరోజు పర్యటనలో ఇన్ని సమస్యలా...

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం... ప్రమాదంలో ప్రజల ప్రాణాలు...

కట్టె కొయ్యలకు వేలాడుతున్న కరెంటు తీగలు... ఇదేనా మీరు చేసానని చెబుతున్న అభివృద్ధి... చెవన్న

బెదిరింపులతో సమస్యకు పరిష్కారం కాదు... సమస్యను పరిష్కరిస్తేనే దానిని పరిష్కారం అంటారు...

గ్రామాలలో సమస్యలు చెప్పుకుంటే ప్రజలను భయపెట్టి సమస్యలే లేనట్టుగా స్టోరీ సృష్టిస్తున్నారు...

చంద్రగిరి ఎమ్మెల్యే ఎన్నికల ముందు మీరు గ్రామాలలో పర్యటించండి... అభివృద్ధి ఎక్కడ దొరుకుతుందో తెలుస్తుంది.

టిడిపి ప్రభుత్వంలో నాని అభివృద్ధి చేస్తుంటే అడ్డుకున్నారు... ప్రభుత్వం మీది... మీరే ఎమ్మెల్యే.. మీరే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు...

మరి ప్రజలు ఎప్పుడు అభివృద్ధి చెందుతారు...ఎమ్మెల్యే

చంద్రగిరి ఎమ్మెల్యే అడుగుజాడల్లో చంద్రగిరి నియోజకవర్గ అధికారులు...

చంద్రగిరి ఎమ్మెల్యే చెవన్న ను ప్రశ్నించిన పులివర్తి సుధా రెడ్డి.

**చిన్నగొట్టిగల్లు 7 అక్టోబర్ (శ్రీచక్ర)**

చంద్రగిరి నియోజకవర్గం సమస్యలకు నిలయంగా... ప్రగతికి దూరంగా ఉందని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామీణ ప్రాంతాలలో "బాబుతో నేను" అనే కార్యక్రమంలో పర్యటిస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని చెప్పారు. స్వార్థ రాజకీయాల కోసం అడ్డదారుల్లో అందలమెక్కాలని చూస్తున్న ఎమ్మెల్యే, ప్రజా సమస్యలు పట్టవా..? అని ఆమె ప్రశ్నించారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలంలోని దేవరకొండ పంచాయతీలో పులివర్తి సుధా రెడ్డి "బాబుతో నేను" అనే కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులతో కలసి నిర్వహించారు. దేవరకొండ పంచాయతీకి చేరుకున్న ఆమెకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీలోని గుట్టవాండ్లపల్లె, దూది వాండ్ల పల్లె, మాదిగ పల్లె, మల్లెల వాండ్ల పల్లె, కొత్తపల్లి, ప్రాంతాల మీదుగా పులివర్తి సుధా రెడ్డి..,"బాబుతో నేను" అనే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల గ్రామీణ ప్రాంతాల ప్రజలు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను సుధా రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కట్టెల కొయ్యకు వేలాడుతున్న కరెంటు తీగల నుంచి తమకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆమెకు మొరపెట్టుకున్నారు. పల్లెలన్నీ సమస్యలకు నిలయంగా మారుతున్న చంద్రగిరి



నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రం కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందిందని మాటల గారడీ చేస్తున్నారు.ప్రజల చిన్ని చిన్ని సమస్యలను తీర్చాలంటే అధికార పార్టీ ఎమ్మెల్యే అనుమతి కచ్చితమా... తాసిల్దార్ కార్యాలయంలో సంతకం పెట్టాలన్నా... మండల కార్యాలయంలో అభివృద్ధిపై చర్చించాలన్నా ...సొంత ఆస్తుల రిజిస్ట్రేషన్ లో జరగాలన్నా... పంచాయితీల మంచి నీరు, వీధిలైట్లు, కావాలన్నా... ఏరియా ఆసుపత్రిలో సరైన వైద్యం చేయాలన్నా... చివరికి దోమలకు మందు కొట్టాలన్నా... ఎమ్మెల్యే అనుమతి ఉంటేనే సుమా... ఇలా అయితే చంద్రగిరి నియోజకవర్గ ఎలా అభివృద్ధి చెందుతుంది ఎప్పటికీ అభివృద్ధి చెందుతుంది. ప్రజలు పై విషయాలను గమనించి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో నాని గారిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

# వన్యప్రాణి సంరక్షణ అందరి భాధ్యత... : అటవీశాఖ అధికారి చక్రపాణి

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...

**చంద్రగిరి,7 అక్టోబర్ (శ్రీచక్ర)**

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని ఏ రంగంపేట అటవీశాఖ అధికారి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చక్రపాణి అన్నారు. శనివారం ఉదయం ఏ రంగంపేట పంచాయతీలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శేషాచల అటవీ సమీప ప్రాంతాలలో ఉన్న గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని అడవుల నుంచి సమీప గ్రామాల లోకి పంట పొలాల్లోకి వచ్చిన వన్యప్రాణులను కాపాడి అటవీ శాఖ అధికారులకు అప్పగించాలని ఆయన కోరారు. అందులో భాగంగా ఏ రంగంపేట పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థి దశ నుంచే వన్యప్రాణుల పట్ల అవగాహన కలిగి ఉండాలని డిఆర్ఓ చక్రపాణి కోరారు. కొన్ని అరుదైన జంతువులు కనుమరుగైపోతున్నాయని వాటి మనుగడ మానవ




జీవితానికి ఎంతో అవసరమని... వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , అటవీ శాఖ ఎఫ్ బి ఓ లు రవి, రెడ్డప్ప, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు తోడుగా ఉందాం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టిడిపి యువ నాయకుడుడాక్టర్ మస్తాన్ యాదవ్

**శ్రీచక్ర వెంకటగిరి**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో 14 వ వార్డు బొగ్గులు మెట్ట ప్రాంతంలో చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు తోడుగా ఉందాం అనే కార్యక్రమాని వెంకటగిరి నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు డాక్టర్ మస్తాన్ యాదవ్ ప్రారంభించారు. ముందుగా బొగ్గుల మిట్ట లోని పోలేరమ్మ గుడి లో ముందుగా పూజలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ.. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమని అన్నారు. అనంతరం వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి టిడిపి నాయకులు పై అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతోమంది యువత ట్రైనింగ్ పొంది ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా నిలవాలని కోరారు. రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, శ్రీనివాసులు యాదవ్ , గరిటి చెంచయ్య యాదవ్, మరియు టిడిపి నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ అభిమానులు యువత పాల్గొన్నారు..




# జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల ఇబ్బందులు

**జోగులాంబ గద్వాల అక్టోబర్ 7(శ్రీచక్ర)**

పేరుకే జిల్లా ఆసుపత్రి కానీ ఎటువంటి సేవలు అందాక ప్రజల ప్రాణాలతోటి చెలగాటమాడుతున్న ఆధికారులు పట్టించుకోవాదం లేదని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ ఆరోపించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది హాస్పిటల్ కి వచ్చిన ప్రజల్ని పట్టించుకోకుండా వాళ్ళ సొంత పనులు చేసుకుంటూ ప్రజలను నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శాయించారు.వెంటనే జిల్లా కలెక్టర్ ఆసుపత్రిని సందర్శించి హాస్పిటల్ సిబ్బందిపై చర్య తీసుకోవాలి ఆయన డిమాండ్ చేసారు.జిల్లాలో ఉన్నటువంటి నాయకులు అధికారులు మేమంటే మేము అనుకుంటూ పదవులకు ఆశపడుతున్నారు తప్ప ప్రజలు ఏమైపోయినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.మాటలలోనే బంగారు తెలంగాణ చేతల్లో మాత్రం శూన్యం తప్ప మారింది ఏమీ లేదు ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోకుండా ప్రజల్ని ఇబ్బంది పెడుతున్న పరిస్థితి కనబడుతోంది ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ మరి ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు.

# హీరోయిన్ అవుతానని అనుకోలేదు..

ప్రియా ప్రకాష్ వారియర్.. ఈ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఒరు అదార్ లవ్ సినిమా తో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్ అయింది ప్రియా ప్రకాష్ వారియర్. ఈ చిత్రంలో ఆమె నటనతో కన్నుకొట్టే ఎక్స్?ప్రెషన్? తో యూత్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది.మొదటి సినిమా తోనే సౌత్ ఇండస్ట్రీలో ఫుల్ పాపులారిటీని సొంతం చేసుకుంది. మలయాళంలో విడుదలైన ఈ మూవీ ఆ తర్వాత తెలుగుతోపాటు మిగత భాషల్లో కూడా డబ్ అయి మంచి విజయం సాధించింది. ఈ తర్వాత ప్రియాకు అంతగా అవకాశాలు అయితే రాలేదు. అప్పుడప్పుడు నటించిన చిత్రాలు కూడా అంతగా ఆకట్టుకోలేకపోయాయి. ఇటీవలే ఈ భామ బ్రో సినిమా తో తెలుగు తెరపై సందడి చేసింది. సాయి ధరమ్ తేజ్, పవన్ కళ్యాణ్ కలిసి నటించిన ఈ చిత్రంలో తేజ్ చెల్లి పాత్రలో కనిపించింది. అయితే సినీ ఇండస్ట్రీ లో హీరోయిన్ గా ఓ వెలుగు



వెలగాలని ప్రియా ఎప్పుడూ కూడా అనుకోలేదట. అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినట్లు ఆమె చెప్పుకొచ్చింది. చిన్నప్పటి నుంచి సినిమా లు చూడడమంటే తనకు ఎంతో ఇష్టమని.. సినిమాలు చూసి ఇంట్లో అద్దం ముందు నిలబడి నచ్చిన హీరోయిన్స్ పాత్రల మాదిరిగా నటించేదానని ఆమె చెప్పుకొచ్చింది. కానీ తాను నటి అవుతానని తన తల్లిదండ్రులే కాదు.. తానూ కూడా అస్సలు ఊహించలేదని తెలిపింది. చదువుకుంటున్న సమయంలోనే నేను అడిషన్ లో పాల్గొని సెలక్ట్ అయ్యానని ఆ సినిమా పూర్తి చేయడానికి తన తల్లిదండ్రులు అంగీకరించినట్లు చెప్పుకొచ్చింది. ఒరు అదార్ లవ్ తో హీరోయిన్ గా పరిచయమై.. ఆ తర్వాత వరుస అవకాశాలు రావడంతో నటిగా మారినట్లు ప్రియా తెలిపింది.ఈ భామ తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో పలు ల్లో నటించి అలరించింది ఇప్పుడు ఈ బ్యూటీ హిందీలో కూడా అవకాశాలు అందుకుంటుంది.. ఓవైపు సినిమా ల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో కూడా ఎంతో యాక్టివ్ గా ఉంటుంది ప్రియా. నిత్యం తన హాట్ ఫొటోస్ ను షేర్ చేస్తుంటుంది. సోషల్ మీడియా లో కూడా భారీ క్రేజ్ సంపాదించుకుంది.


# డిజైనర్ శారీలో మృణాల్ ఠాకూర్



సీతారామం చిత్రంలో సర్ప్రైజింగ్ పెర్ఫామెన్స్, అందంతో ఒక్కసారిగా మృణాల్ ఠాకూర్ క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. మృణాల్ ఠాకూర్ అందానికి, నటనకి ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. సీతారామం చిత్రంలో సర్ప్రైజింగ్ పెర్ఫామెన్స్, అందంతో ఒక్కసారిగా మృణాల్ ఠాకూర్ క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. మృణాల్ ఠాకూర్ అందానికి, నటనకి ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. నార్త్ బ్యూటీ అయినప్పటికీ తెలుగు అమ్మాయిలాగా ఆమె చీర, లంగాఓణీలో మైమరపించింది. త్వరలో మృణాల్ ఠాకూర్ టాలీవుడ్ లో భారీ ఆఫర్స్ అందుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్టార్ హీరోల చిత్రాలకు ఆమె ఛాయిస్ గా మారుతోంది. అంతలా సీతా రామం చిత్రంలో ప్రేక్షకుల హృదయాలు దోచుకుంది ఈ యంగ్ బ్యూటీ. మరొక్క హిట్ కొడితే మృణాల్ సౌత్ లో టాప్ హీరోయిన్ గా మారిపోవడం పక్కా అని నెటిజన్లు అంటున్నారు. నటన పూర్తిగా రాకున్నా గ్లామర్ తో నెట్టుకొచ్చేస్తున్న చాలా మంది హీరోయిన్లకు మృణాల్ ఠాకూర్ బిగ్ థ్రెట్ అని అంటున్నారు. అయితే మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియా రచ్చ మాత్రం వేరే విధంగా ఉంది. ఆమెకి హోమ్లీ ఇమేజ్ నచ్చడం లేదేమో..వేరే ప్లాన్స్ ఉన్నాయేమో అని నెటిజన్లు అంటున్నారు. సోషల్ మృణాల్ తెగింపు చూస్తుంటే ఆమె గ్లామర్, బోల్డ్ ఇమేజ్ కోరుకుంటోంది అని నెటిజన్లు అంటున్నారు. మా సీతా మహాలక్ష్మి, ఏంటీ దారుణం అని ఆశ్చర్యపోతున్నారు. తాజాగా మృణాల్ ఠాకూర్ డిజైనర్ శారీలో మెరిసింది. మృణాల్ చిరునవ్వులు చిందిస్తూ పిచ్చ హాట్ గా ఫోజులు ఇచ్చింది. ఎగసి పడుతున్న క్లీవేజ్ అందాలతో మృణాల్ చేస్తున్న గ్లామర్ రచ్చ అంతా ఇంతా కాదు. నడుము సొగసుతో కూడా మాయ చేసింది.

# విడుదలపై హింట్ ఇచ్చేసిన డైరెక్టర్

ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో సినిమాకి సంబంధించి అలాగే ఏదొక కనెక్షన్ ఉంటూనే ఉన్న సంగతి తెలిసిందే. కాగా గతం నుంచి కూడా ఉన్నప్పటికీ ఇప్పుడు అయితే సినిమా నటుల కొందరి ప్రత్యేక కలయికలో అయితే పాలిటిక్స్ మరింత రసవత్తరంగా మారుతున్నాయి.దీనితో ఇదే సినిమాలు అడ్డుపెట్టుకొని రాజకీయ నాయకులూ కూడా ప్రేక్షకులకి మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు అలా గతంలో 2019 ఎన్నికల సమయంలోనే పలు సంచలన సినిమాలు రాగా ఈ సినిమాలలో స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జీవిత చరిత్రలో భాగమైన పాదయాత్రపై దర్శకుడు మహి వి రాఘవ చేసిన సినిమానే “యాత్ర”. అయితే అదే సమయంలో వచ్చిన అన్ని చిత్రాల్లో ఇది కాస్త బెటర్ గా థియేటర్స్ లో ఆడింది. కాగా దీనికి అయితే ఈసారి కొనసాగింపుగా యాత్ర 2 ని వై ఎస్ కొడుకు వై ఎస్ జగన్ పై చేస్తుండగా ఈ సినిమా కోసం కూడా చాలా మంది ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాని తాను ఎపుడో తనకి డబ్బులు రావాలి అంటే ఎన్నికల ముందే రిలీజ్ చేస్తానని తెలిపాడు. ఇపుడు ఈ డేట్ అయితే వచ్చేసింది. కాగా



దీనిపై దర్శకుడు పెట్టిన పోస్ట్ లో హింట్ తో అయితే డేట్ పై క్లారిటి వచ్చేసింది. తాను చేసిన మొదటి సినిమా 2019 లో ఫిబ్రవరి 8న విడుదల చేయగా మళ్ళీ ఎన్నికల సంవత్సరం 2024 సరిగ్గా ఫిబ్రవరి 8 అంటూ పోస్ట్ చేశారు. దీనితో యాత్ర 2 కూడా అదే డేట్ లో వస్తుంది అని కన్ఫర్మ్ అయ్యిపోయింది. ఇక ఈ చిత్రంలో వై ఎస్ పాత్రలో మలయాళ నటుడు మమ్ముట్టి జగన్ పాత్రలో తమిళ నటుడు జీవా నటిస్తున్నాడు.

# కృతి శెట్టి దశ తిరగబోతోందట ..!

ఒకప్పుడు రేసులో అనూహ్యంగా దూసుకొచ్చిన కృతి శెట్టి, అంతే అనూహ్యంగా వెనకబడిపోయింది. కథల ఎంపికలో పొరపాట్లు అనాలా.? లేదంటే, బ్యాడ్ టైమ్ అనుకోవాలా.? కారణం ఏదైతేనేం, ‘ఉప్పెన’ బ్యూటీ ప్రస్తుతం చాలా చాలా తక్కువ అవకాశాలతో నెట్టుకొచ్చే పరిస్థితి ఏర్పడింది. కానీ, మళ్ళీ ఆమె దశ తిరిగేలా కనిపిస్తోంది. ప్రస్తుతం మూడు పెద్ద సినిమాల్లో కృతి శెట్టిని హీరోయిన్‌గా అనుకుంటున్నారట. అందులో, ఇద్దరు యంగ్ మరియు స్టార్ హీరోలతో సినిమాలున్నాయని అంటున్నారు. మరొకటి, ఓ మోస్తరు యంగ్ హీరో అయినా.. చాలా పెద్ద సినిమా అట.! తెలుగు సినీ పరిశ్రమకి హీరోయిన్ల కొరత వుంది. ఈ క్రమంలో దర్శక నిర్మాతలకి వేరే ఆప్షన్ కనిపించడంలేదు. ఈ మధ్యనే ఓ ముంబై బ్యూటీతో టెస్ట్ షూట్ నిర్వహించారు ఓ ప్రతిష్టాత్మక సినిమాకి. టెస్ట్ షూట్ రిజల్ట్ నెగెటివ్.. అని అంటున్నారు. ఆ వెంటనే హుటాహుటిన కృతి శెట్టికి కబురు పంపారట. కబురు అందగానే, హైద్రాబాద్‌లో వాలిపోయిందట కృతి శెట్టి. లుక్ టెస్ట్ రిజల్ట్ పాజిటివ్‌గా వస్తే, ఆ ప్రెస్టీజియస్ మూవీలో కృతి శెట్టినే హీరోయిన్ అవ్వొచ్చని అంటున్నారు. ఇంకోపక్క, ఓ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం కూడా కృతి శెట్టిని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. అది కూడా. ప్రెస్టీజియన్ మూవీయేనట.! పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.



# బంపర్ ఆఫర్ కొట్టేసిన హనీరోజ్..

మలయాళ ముద్దుగుమ్మ హనీరోజ్ గురించి కొత్తగా పరిచయాలు అవసరం లేదు. నందమూరి బాలకృష్ణ హీరోగా వచ్చిన “వీరసింహారెడ్డి” మూవీతో హనీరోజ్ తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది.ఇందులో బాలయ్యకు మరదలిగా, తల్లిగా డబుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అదరగొట్టింది. వీరసింహారెడ్డి తర్వాత తెలుగు తెరపై హనీరోజ్ మళ్లీ కనిపించకపోయినా.. సోషల్ మీడియా ద్వారా కవ్వించే ఫోటోషూట్లతో ఫుల్ ఫాలోయింగ్ పెంచుకుంటోంది. అయితే తాజాగా తెలుగులో హనీరోజ్ ఓ బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూవీలో ఆమెకు ఛాన్స్ వచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్ట్స్ లో “ఉస్తాద్ భగత్ సింగ్” ఒకటి. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో యంగ్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని మరియు వై. రవిశంకర్ ఈ మూవీని నిర్మిస్తుండగా.. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నాడు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం తాజాగా హరీష్ శంకర్.. హనీరోజ్ ను సంప్రదించాడట. తనకు పాత్రకు మంచి ప్రధాన్యత ఉండటం, పైగా పవన్ కళ్యాణ్ మూవీ కావడంతో హనీరోజ్ వెంటనే ఓకే చెప్పేసిందట. త్వరలోనే హనీ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ షూటింగ్ లో జాయిన్ కానుందని ప్రచారం జరుగుతోంది.



# త్రిష ఒడిలో ఎవరీ బుడతడు..?

దక్షిణాది సినీ పరిశ్రమలో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది చెన్నై చంద్రం త్రిష. రెండు దశాబ్దాలకుపైగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ మూవీ లవర్స్‌ను ఫిదా చేస్తోంది త్రిష . ఈ ఏడాది మణిరత్నం భారీ మల్టీస్టారర్ పొన్నియన్ సెల్వన్ – 2తో సూపర్ సక్సెస్ అందుకున్న త్రిష.. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా ఉంది. సోషల్ విరీడియాలో ఈ భామకుండే క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా త్రిష ఒడిలో బుడతడు సందడి చేసిన వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఆ పిల్లాడు ఎవరై ఉంటారు.. అంటూ తెగ చర్చించుకోవడం మొదలుపెట్టారు వీడియో చూసిన నెటిజన్లు. మరి త్రిష ఎత్తుకున్న బుడతడెవరనే కదా వీరీ డౌటు. మలయాళ నటి మియా జార్జ్ కుమారుడు. త్రిష వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ది రోడ్. ఇందులో మలయాళ భామ మియాజార్జ్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ టైంలో త్రిష ఇలా మియాజార్జ్ కుమారుడిని ఎత్తుకొని కనిపించింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ది రోడ్ అక్టోబర్ 6న థియేటర్లలో సందడి చేయనుంది. త్రిష నటిస్తోన్న సినిమాల్లో ఒకటి లియో. విజయ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. త్రిష మరోవైపు మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ నటిస్తోన్న రామ్.. పార్టు 1, సథురంగ వెట్టై 2, కమల్ హాసన్– మణిరత్నం కాంబో ప్రాజెక్ట్ కమల్ హాసన్ 234, అజిత్‌కుమార్, మగిజ్ తిరుమేని కాంబోలో వస్తున్నలో నటిస్తోంది.



# మ్యాడ్ మోత మోగించబోతోందా?

ఈ వారం టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర మ్యాడ్ రష్ చూస్తున్నాం. ఒకేసారి అరడజను చెప్పుకోదగ్గ సినిమాలు రిలీజయ్యాయి శుక్రవారం. ఏదో నామమాత్రంగా రిలీజవుతున్న సినిమాలను కూడా కలుపుకుంటే నంబర్ పది దాకా ఉంది.ఐతే కొత్త రిలీజ్‌ల్లో చాలా చిత్రాలు మినిమం ఇంపాక్ట్ కూడా క్రియేట్ చేసేలా లేవు. ఒక్క మ్యాడ్ సినిమాకు మాత్రమే ఫుల్ పాజిటివ్ టాక్ వచ్చింది.తమిళ అనువాద చిత్రం చిన్నాకు మంచి టాక్ ఉన్నా లిమిటెడ్ రిలీజ్‌తో వచ్చిన ఆ చిత్రం ప్రేక్షకుల దృష్టిలో ఏమాత్రం పడుతుందన్నది సందేహంగానే ఉంది. మిగతా సినిమాలు నెగెటివ్, డివైడ్ టాక్ తెచ్చుకున్నాయి. ఒకేసారి ఎక్కువ సినిమాలు రిలీజైనపుడు నెగెటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు ఎలా అడ్రస్ లేకుండా పోతాయో.. అన్నింట్లోకి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాకు అంత అడ్వాంటేజ్ ఉంటుంది. ఇప్పుడు మ్యాడ్‌కు కూడా అలాగే కలిసొచ్చేలా ఉంది. ముందు రోజు రాత్రి ప్రిమియర్ల నుంచే మ్యాడ్‌కు హిట్ టాక్ వచ్చింది. తొలి రోజు షో షోకి పాజిటివ్ టాక్ పెరుగుతూ వెళ్తోంది. సాయంత్రానికి సినిమాకు చాలా చోట్ల హౌస్ ఫుల్స్ పడిపోయాయి. యూత్ సినిమాను ఎగబడి చూస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మ్యాడ్




మరీ గొప్ప సినిమా కాకపోయినా ఉన్న వాటిలో బెస్ట్, టైంపాస్ వినోదానికి ఢోకా లేకపోవడంతో యూత్‌కు ఇదే ఫస్ట్ ఛాయిస్ అవుతోంది. సినిమాకు క్రమంగా స్క్రీన్లు కూడా పెరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. శు క్రవారం సాయంత్రం బుక్ మై షోలో మ్యాడ్‌కు ఫుల్ పాజిటివ్ ట్రెండ్స్ కనిపిస్తున్నాయి. చూస్తుంటే బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా ఫుల్ అడ్వాంటేజ్ తీసుకునేలా ఉంది. ఫుల్ రన్లో ఈజీగా పది కోట్ల షేర్ మార్కును సినిమా క్రాస్ చేసేలా ఉంది. ఇంకా పెద్ద నంబర్స్ నమోదైనా ఆశ్చర్యం లేదేమో. కొత్త దర్శకుడు కళ్యాణ్ శంకర్ రూపొందించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించింది.

Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**